17 సంవత్సరాలు
సేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
21 శుక్రవారం, జూన్ 2024 పేజీలు: 08

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రెవిన్యూ యంత్రాంగా ఎల్లప్పుడు ముందుండాలి

### డిఆర్వో సత్యనారాయణ




8లో

## రైల్వే కోడూరు అభివృద్ధి లక్ష్యంగా డిప్యూటీ సీఎంతో రూపానంద రెడ్డి



చిట్వేలి మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాష్ట్ర రాజకీయాలలో సంచలనం నిస్వార్ధమైన రాజకీయ నాయకుడు నిజాయితీకి మారుపేరు అయిన పవన్ కళ్యాణ్ ను ప్రజల శ్రేయసేలక్ష్యం రైల్వే కోడూరు అభివృద్ధి తన ధ్యేయంగా రూపానంద రెడ్డి ప్రత్యేక కార్యచరణ రూపొందించుకుని రాష్ట్రస్థాయి మంత్రులతో విస్తృతంగా చర్చలు జరుపుతూ సేవా దృక్పథం గల వ్యక్తి రాజకీయాలలోకి వస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని ఆయన కార్యాచరణం సిద్ధం చేసుకున్నాడని విశ్వసనీయ సమాచారం ఇప్పటికే రైల్వేకోడూరులో అభివృద్ధి పనులు ఉధృతంగా జరుగుతున్నాయి అలాగే రవాణా శాఖ మంత్రితో సమావేశమై బస్టాండ్ యొక్క రూపురేఖలు మా ర్చాలని ఆయన సంకల్పించుకోవడం జరిగింది అలాగే పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి అటవీ శాఖలకు సంబంధించిన విషయాలపైన డిప్యూ టీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో ప్రత్యేకంగా సమావేశమై ఆయన రైల్వే కోడూరు ప్రణాళికను వివరించడం జరిగింది అందుకు డిప్యూటీ సీఎం రాష్ట్రంలోనే రైల్వేకోడూరును అభివృద్ధి పదంలో తీసుకుపోయే విధంగా తను అన్ని రకాల సహకరిస్తానని రూపానంద రెడ్డికి తెలియజేసినట్లు విశ్వసనీయ సమాచారం. మరో పక్క ఆయన సతీమణి విస్తృతంగా నియోజకవర్గంలో పర్యటిస్తూ కార్యకర్తలకు అందుబాటులో ఉండి సమ స్యల పరిష్కారంలో ముందంజలో ఉన్నారు ఎమ్మెల్యేని రూపానందరెడ్డిని కలవడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి అల్పాహారము తో పాటు భోజన వసతి కూడా అక్కడ కల్పించడం ఆ కుటుంబానికి ఉన్న సంస్కారాన్ని తెలియజేస్తుంది పేదవారి కష్టాలు తీర్చే అన్నపూర్ణాదేవిగా వరలక్ష్మిని అభివర్ణిస్తున్నారు

# నిలువు దోపిడి



కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడింది అనే సామెత వినోదం కోసం వెళితే జేబుకు చిల్లు పడి, వినోదం దేవుడు ఎరుగు భారీ ఖర్చును ఎలా తట్టుకోవాలి రా దేవుడా అనే సినీ ప్రియునికి అచ్చు గుద్దినట్లు సరిపోతుంది. థియేటర్ కి వచ్చి సినిమా చూడండి అంటూ సినిమా ఇండస్ట్రీ వారు ప్రేక్షకులను ఇచ్చిన ఆహ్వానాన్ని మన్నించి ,సినీ ప్రియులు కూడా చక్కగా థియేటర్లో వినోదాన్ని ఆస్వాదించవచ్చని థియేటర్ల లోకి అడుగు పెడితే నిలువు దోపిడీ చేస్తున్నారని పలువురు ప్రేక్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వినోదం పేరుతో ప్రజలకు కుచ్చు టోపీ..**
**థియేటర్ కి వెళ్తే జేబుకు చిల్లే..**
**ప్రభుత్వ ఆదేశాలు భేఖాతర్..**
**ఇష్టారాజ్యంగా ధరలు..**
**పార్కింగ్, క్యాంటీన్‌లలో భారీ వసూళ్లు..**
**పట్టించుకోని అధికారులు..**

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: సినిమా అంటే మోజు ఎవరికి ఉండదు చెప్పండి. అలాగే సినిమా థియేటర్లోకి వెళ్లి కుటుంబ సమేతంగా చక్కగా వినోదాన్ని ఆహ్వానించాలని ప్రతి కుటుంబం అనుకుంటుంది. ఇక పండగలకైతే ఏదో ఒక సినిమా చూడకపోతే నిద్రపోని కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. తమ అభిమాన హీరోల సినిమాల కోసం ఎదురుచూసే అభిమానులు ఎంతోమంది ఉన్నారు. ఇలాంటి వారందరి ఆశలను అడియాసలు చేసేలా థియేటర్ యాజమాన్యాలు సినిమా థియేటర్కు వచ్చే ప్రేక్షకులను నిలువు దోపిడీ చేస్తున్నాయి. అడుగడుగున భారీగా వసూలు చేసుకుంటూ ప్రేక్షకులు థియేటర్లకు వచ్చేందుకే భయపడేలా చేస్తున్నాయి. ముఖ్యంగా ఇటీవల చాలా ప్రాంతాలలో సినిమా టికెట్ ధర 150 రూపాయలు నుండి మొదలవడం, వందకు తక్కువ కాకుండా టికెట్లు ఉండడం ఒక భారమైతే, ఆ థియేటర్లకు వెళ్లేందుకు టికెట్లు కొనుగోలు చేసుకోవడంతోపాటు సినిమాని ఆస్వాదించాలంటే 8లో

# అరటి రైతులకు పెనుగాలుల భయం



పులివెందుల, మేజర్‌న్యూస్ : వేసవి వచ్చింది అని అంటే రైతులకు గుండెల్లో దడ పుడుతుంది. ప్రతి ఏటా వేసవిలో పెనుగాలులు రావడం సహజం. ఏప్రిల్ నుంచి మే మొదటి వారంలోపు వడగాలులు వీయడం సహజ సిద్ధం. ప్రస్తుతము వేసవి రానే వచ్చింది ప్రస్తుతం ఉన్న ఉగ్రతలను చూస్తే వడగాలులు పెనుగాలులు ఎక్కడ విరుచుకుపడతాయోనని అరటి రైతులు ఆందోళనకు గురవుతున్నారు. గత రెండేళ్లు మినహాయిస్తే గడచిన కాలాలలో ప్రకృతి వైపరీత్యాలకు అరటి రైతులు దెబ్బతిన్నారు. గతంలో సంభవించిన భయంకర పెనుగాలులకు అరటి తోటలు నేలమట్టమయ్యాయి. దెబ్బతిన్న పంటలను రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు చుట్టపు చూపుగా రావడం, పలకరించడం షరా మామూలే. కానీ పూర్తిస్థాయిలో మాత్రం పరిహారం అందదని రైతులు వాపోతున్నారు. వేలాది రూపాయలు ఇంత సాగుకు పెట్టుబడి వినియోగించి దిగుబడి దశలో పెనుగాలుల దాటికి నేలకొరకడం సాగు రైతులకు తీరని నష్టాలు వస్తాయి. ప్రస్తుతము పులివెందుల ప్రాంతంలో అరటి సాగు విస్తీర్ణం గురించి అధికారులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. పులివెందుల నియోజకవర్గ పరిధిలోని చక్రాయపేట మండలం మినహా మిగిలిన అన్ని మండలాలలో అరటి సాగవుతోంది. గత ఎనిమిది సంవత్సరాలుగా కృష్ణా జలాలు అందుబాటులో ఉన్న కారణంగా అరటి సాగు పై రైతులు మొగ్గు చూపుతున్నారు ఆ మేరకు మండలంలో 4841 హెక్టార్లు, పులివెందుల 19 66 హెక్టార్లు సింహాద్రిపురం 474 హెక్టార్లు, తొండూరు 132 హెక్టార్లు, అలాగే వేంపల్లి 1761 హెక్టార్లు, వేముల మండలంలో 21 17 హెక్టార్లలో అలాంటి సాగవుతోంది. ప్రస్తుతం కొన్ని ప్రాంతాలలో దిగుబడి పరిస్థితిలో ఉంది. సాగు కోసం అరటి పంటను కంటికి రెప్పలా కాపాడుకున్నారు. ఈ స్థితిలో పకృతి వైపరీత్యాలు సంభవిస్తే ఎలా అని సాగు రైతులు సమాలోచనలు జరుపుతున్నారు. అయితే దిగుబడి సులువుగా చేతికిందాలని రైతులు కోరుకుంటున్నారు. అలాగే పెనుగాలుల తప్పిపోవాలని రైతులు దేవుళ్లను వేరుకుంటున్నారు ఆ దిశగా పకృతి సహకరించాలని, అరటి రైతులకు ఎలాంటి ఉపద్రవం రాకూడదని ఆశిద్దాం.

# మదనపల్లెలో 25న వాహనాలకు వేలం: సీఐ



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : మదనపల్లె ఎస్ఈబి పోలీసులకు ఎక్సైజ్ కేసుల్లో పట్టు బడ్డ వివిధ వాహనాలకు బహిరంగ వేలం వేస్తున్నట్లు సెబ్ సీఐ రమేష్ రెడ్డి తెలిపారు. గురువారం సిఐ మీడియాతో మాట్లాడుతూ.. వాహనాల వేలంలో పాల్గొనే వారు ముందుగా ధరావత్తు రూ.5,000 చెల్లించి సభ్యత్వం, టోకెన్ పొందాలన్నారు. 24న లోపు టోకెన్ తీసుకున్న వారే 25న జరిగే వాహనాల వేలంలో పాల్గొనే అర్హత ఉంటుందన్నారు. సభ్యత్వం, టోకెన్ లేనివారికి వేలంలో పాల్గొనే అనుమతి లేదని చెప్పారు. పడుకున్న వెంటనే 18% జీఎస్టీ, పూర్తి నగదు చెల్లిస్తేనే వాహనాలు ఇస్తామని సీఐ తెలిపారు..

# కబడ్డి పోటీలో గోల్డ్ మెడల్ సాధించిన రెడ్డి ప్రసాద్



రామాపురం మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా రామాపురం మండలం నల్లగుట్ట పల్లి పంచాయతీ బీసీ కాలనీకి చెందిన గంపరెడ్డి ప్రసాద్ జాతీయ కబడీ పోటీల్లో బంగారు పతకం సాధించాడు. జమ్మూ కాశ్మీర్లో లోని ఎంఏ స్టేడియంలో నాలుగవ వైఎస్పిఏ నేషనల్ ఛాంపియన్షిప్ 2024లో అబవ్ 19 విభాగంలో ఈ నెల 11. 12. 13. తేదీలలో జరిగిన కబడి పోటీలలోరెడ్డి ప్రసాద్ ప్రథమ స్థానం గెలుపొంది గోల్డ్ మెడల్ ప్రశంస పత్రాలు అందుకున్నారు. బంగారు పతకం సాధించడం పట్ల తల్లిదండ్రులు బంధువులు మండల ప్రజలు అభినందించారు.

## యూనియన్ బ్యాంక్ మేనేజర్‌గా సునీల్



వేముల మేజర్ న్యూస్ : వేముల మండలంలోని స్థానిక వేములలో ఉన్న వేముల యూనియన్ బ్యాంకు మేనేజర్ గా వై.సునీల్ నియామకం అయ్యారు. గురువారం ఆయన వేముల యూనియన్ బ్యాంక్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన మేనేజర్ నరేంద్రకుమార్ పులివెందుల బ్రాంచ్ కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో జోగులాంబ జిల్లా, మహబూబ్ నగర్ రీజియన్ మాచెర్ల బ్రాంచ్‌లో పనిచేసే మేనేజర్ వై .సునీల్ నీ ఇక్కడకి బదిలీ చేశారు. దానితో ఆయన గురువారం వేముల యూనియన్ బ్యాంక్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తాం అని, మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యం అన్నారు.

## నారా భువనేశ్వరి పుట్టినరోజు వేడుకలు



రాజంపేట, మేజర్ న్యూస్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను తెలుగు దేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆదేశానుసారం వారి క్యాంపు కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తెలుగు దేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఎందరో నిరుపేదలను ఆదుకున్న మాతృమూర్తి భువనేశ్వరి అని, చంద్రబాబు అరెస్టు సమయంలో కార్యకర్తలకు ధైర్యం నిం పుతూ "నిజం గెలవాలి" యాత్ర ద్వారా పార్టీ క్యాడర్‌కు ఒక భరోసా తోపాటు, ధైర్యాన్ని నింపారన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, శవనవారి పల్లె సర్పంచ్ ప్రమీల, సీనియర్ నాయకులు కోటయ్య నాయుడు, మండల సీనియర్ నాయకులు జి.వి సుబ్బరాజు, టిఎన్ ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్,తెలుగుయువత పార్లమెంట్ అధికార ప్రతినిధి సింగన పరశురాం నాయుడు, డాక్టర్ రామారావు,సునీల్ శెట్టి, యువ నాయకులు నాగేంద్ర తులసి, కొల్లావారిపల్లె పవన్‌కుమార్ నాయుడు, రామ్మోహన్, శంకర్ స్వామి పాల్గొన్నారు.

## శ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవంలో బత్యాల



రాజంపేట, మేజర్ న్యూస్ గురువారం రాజంపేట మండలం తాళ్లపాక పంచాయతీ సిద్దలపల్లి రాసపల్లి గ్రామంలో శ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవం సందర్భంగా టిడిపి నేతలు తెలుగు యువత పార్లమెంట్ అధి కార ప్రతినిధి జగదాభి పాండురాజు బూత్ కన్వీనర్ జగతాభి రాజేంద్ర రాజు గార్ల ఆహ్వానం మేరకు విచ్చేసి మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆయనను శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం వారి ఇంట్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# 22న అవధూత నారాయణస్వామి 75వ వార్షికోత్సవం

రామాపురం మేజర్ న్యూస్: మండలంలోని సుద్దమల్ల పంచాయతీ ఓబుల్‌రెడ్డిగారిపల్లిలో వెలసిన శ్రీ అవధూత నారాయణ స్వామి 75వ ఆరాధన మహోత్సవం కార్యక్రమం శనివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. శనివారం ఉదయం అభిషేకం మహాగణపతి స్వస్తి పుణ్య వచనం. మండపారాధన పూజ. రుద్రాభిషేకం. మహా మంగళహారతి. తీర్థ ప్రసాదాలు. అన్నదాన కార్యక్రమం నిర్వహింపబడ తాయని నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం లక్కిరెడ్డిపల్లికు చెందిన శివసాగర్ కోలాటం భజన నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు. ఈ ఆరాధన ఉత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సద్గురువుల కృపకు పాత్రుల కావాలని కోరారు.

# అభివృద్ధి ప్రదాత మీరే

### టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అంటూ రైల్వే కోడూ రు టిడిపి ఇన్చార్జి కింగ్ మేకర్ ముక్కా రూపానందరెడ్డి పేర్కొన్నారు. బుధవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో రూపానంద రెడ్డి కలిసి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేకంగా చర్చించినట్లు తెలిపారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలోని అయిదు మండలాల్లో చేపట్టాల్సిన ముఖ్యమైన పనులను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో చర్చించినట్లు పేర్కొన్నారు. రైతులు పెండింగ్లో ఉన్న బ్రిడ్జి పనులవాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. మొదటగా ఆర్టీసీ బస్టాండ్ సందర్శించి దానికి సంబంధించిన బౌండరీస్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులతో చర్చించి, రైల్వే కోడూరు ఆర్టీసీ బస్టాండ్‌ను ఆధునీకరణ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రైతులు సంబంధిత కోల్డ్‌స్టోరేజ్ ఏర్పాటు చేసేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు.

## పీలేరులో ఘనంగా రెవెన్యూ దినోత్సవం



పీలేరు మేజర్ న్యూస్ రాష్ట్ర వ్యాప్తంగా గురువారం జరిగిన రెవిన్యూ దినోత్సవంలో భాగంగా పీలేరు మండలం తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో మహబూబ్ బాషా ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలలో కెల్లా అతి ఉత్తమమైనది రెవిన్యూ శాఖ. ఈ శాఖ రారాజుల నుండి వస్తున్నది. మండల వ్యవస్థ వల్ల రైతులకు భూ సమస్యలు భూవివాదాలు పరిష్కరించుకోవడానికి మార్గం ఏర్పడింది. రైతులు సమస్యకు పరిష్కారం దొరికిందని తాసిల్దార్ మహబూబ్ బాషా తెలిపారు. కార్యక్రమంలో డిటి విజయ్ రెడ్డి, ఎలక్షన్ డిటి సుబ్రహ్మణ్యం, ఆర్ఐ చాణిక్య, గణాంక అధికారి రామ్మోహన్, వీఆర్వో ఎర్రయ్య, వీఆర్వో సురేష్, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

## గొర్రెల్లో చిటుక వ్యాధి నిరోధక టీకాలు

### అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ అమరనాథ రెడ్డి



తొండూరు మేజర్ న్యూస్ మండలంలోని యస్.చెర్లోపల్లె గ్రామంలో గురువారం తొండూరు పశువైద్యాధికారి ఆర్ అమరనాథ రెడ్డి గొర్రెలకి చిటుక వ్యాధి నిరోధక టీకాలు తమ సిబ్బందితో వేయించారు తొండూరు అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.అమరనాథ రెడ్డి గొర్రెల కాపరులతో మాట్లాడుతూ ఈ రోజుల్లో గొర్రెలను వృత్తిగా మాత్రమే కాకుండా వాణిజ్య పద్ధతిలో పెంచుతున్నారు అధునాతన యాజమాన్య పద్ధతుల్లో కూడా పెంచుతున్నారు. తొలకరి జల్లులు పడగానే క్లాస్ట్రిడియం అనే బాక్టీరియా విడుదల చేసే విషపదార్థం వల్ల ఈ వ్యాధి వస్తుంది. చిటుక వేసినంత కాలంలోనే విష పదార్థం విడుదల జీవాలు చనిపోతాయి. అందుకే ఈ వ్యాధిని చిటుకు వ్యాధి అంటారు. ఈ వ్యాధిని ఎంటిరోటాక్సిమియా అని వాడుక భాషలో గడ్డి రోగం, మెడసారం, ముచ్చు వ్యాధి అని రకరకాల పేర్లతో పిలుస్తారు. ఈ వ్యాధితో ఒకేసారి పిడుగుపాటుకు చనిపోయినట్లుగా చనిపోతాయి. అందుకే ఈ వ్యాధిని నెత్తి పిడుగు వ్యాధి అని కూడా అంటారు. ఈ చిటుకు వ్యాధి జూన్–జూలై మాసాలలో దొరికే పచ్చిక తిన్న జీవాలలో వస్తుంది. సాధారణంగా చిటుక వ్యాధి లేత వయస్సు ఉన్న దృఢంగా, ఆరోగ్యంగా ఉన్న జీవాలలో, గొర్రెలలో ఎక్కువగా కనిపిస్తుంది. మండలంలో గొర్రెల కాపరులు చిటుక వ్యాధి నిరోధక టీకాలు తప్పకుండా వేయించుకోవాల్సిందిగా ఆయన కోరారు కార్యక్రమంలో వైద్య సిబ్బంది గణేష్ సతీష్ కృష్ణ నితిన్ విద్యావతి పాల్గొన్నారు

## వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసిన చల్లా సునీల్ కుమార్



వేముల మేజర్ న్యూస్: మాజీ ముఖ్య మంత్రి వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని విజయవాడ తాడేపల్లిలోని ఆయన స్వగృహం నందు ఆంధ్ర ప్రదేశ్ పట్రా సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం చల్లా సునీల్‌కుమార్ మాట్లాడుతూ రాబోయే కాలంలో పట్రా కులస్తులకు వైఎస్ఆర్సీపీ పార్టీలో సముచిత స్థానం కల్పించాలి అని రాబోయే కాలంలో తమ కులంను దృష్టిలో ఉంచుకొని తమ కులస్తులకు ఎంఎల్‌ఏ, ఎంపీలుగా అవకాశం కల్పించాలి అని కోరారు. అందుకు మాజీ ముఖ్య మంత్రి వైఎస్ఆర్సీపీ పార్టీ అధినేత సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# అర్హులకు అన్ని పథకాలు అందించండి

### జనసేన ఇన్చార్జ్ సాయినాథ్



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె నియోజకవర్గంలోని తంబళ్లపల్లె, పెద్దమండ్యం, బి.కొత్తకోట, పెద్దతిప్పసముద్రం మండలంలో నిష్పక్షపాతంగా ప్రజల సమస్యల పరిష్కారంలో అధికార యంత్రాంగం పూర్తి సహకారం అందించాలని తంబళ్లపల్లె జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ గురువారం ఎంపీడీవో కార్యాలయలను సందర్శించారు. ఈ సందర్భంగా సాయినాథ్ మాట్లాడుతూ గతంలో వైకాపా ప్రభుత్వంలో ఏకపక్ష నిర్ణయాలు జరిగాయని ఎన్‌డిఏ కూటమి మా అధినేతలు దీనికి విరుద్ధమని అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేయడమే కూటమి లక్ష్యమన్నారు. మండలంలో గతంలో వైకాపా ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేసిన వారిపై నిఘా ఉంచామని త్వరలో ప్రక్షాళన చేసి నిజాయితీగా ప్రజల సేవ చేసే అధికారులకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఐకెపి, ఉపాధి హామీ కార్యాలయాలను సందర్శించారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## వర్షపునీటి వినియోగం, సంరక్షణ, పొదుపుపై అవగాహన



మదనపల్లె,మేజర్ న్యూస్ : భావి తరాల కోసం నీటిని సంరక్షించాల్సిన అవసరం అందరిపైన వుందని మదనపల్లి ఎంపిడిఓ భాను ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం మదనపల్లి మండలం లోని అన్ని గ్రామ పంచాయతీ లలో నీటి వినియోగంపై అవగాహన శిబిరాలు, ర్యాలీలు వాటర్ ఆడిట్ నిర్వహించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, ఎన్నికైన ప్రజా ప్రతినిధులు, ఎంపీడీఓ, ఈఓపిఆర్డి, ఎంఈఓ, పీయస్, ఈఏలు, డబ్ల్యూఈఏలు, పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని ఎంపిడిఓ భాను ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇప్పటికే మంచినీటిని విక్రయించుకుంటున్నామని, ప్రముఖ పట్టణాలన్నిటిలో వేసవిలో నీటి కొరత ఏర్పడుతోందన్నారు.కావున నీటి పొదుపుపై ప్రజలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం వర్షాకాలం మొదలైనందున ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసిపట్టుకొని భూమిపైన దొర్లీ పోకుండా ఇంకిపోయే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

# 23న సర్వసభ్య సమావేశం



యర్రగుంట్ల మేజర్ న్యూస్ ఈనెల 23వ తేదీన తిరుచానూరులో జరుగు సర్వసభ్య సమావేశాన్ని జయప్రదం చేయాలని జనసేన పార్టీ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్, ఆర్‌టిపిపి రాష్ట్ర నాయకులు చంద్రమోహన్ గురువారం జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన జనశక్తి విద్యుత్ ఎంప్లాయిస్ అండ్ కాంట్రాక్ట్ కార్మికుల ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ స్థాపించే క్రమంలో పిలుపునిచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ జనసేన పార్టీకి అనుబంధంగా జనశక్తి విద్యుత్ ఎంప్లాయిస్ అండ్ కాంట్రాక్ట్ కార్మికుల ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ నూతనంగా ఏర్పాటు చేస్తూ ఈనెల 23న తిరుపతి పట్టణ పరిధిలో తిరుచానూరు రెండో వీధిలో ఉన్న ఆర్కే కళ్యాణమండపం నందు జరుగు సర్వసభ్య సమావేశానికి విద్యుత్ శాఖలో పనిచేసే ఉత్సాహ వంతులైన ఉద్యోగులు కాంట్రాక్ట్ కార్మికులు రాష్ట్ర నలుమూల నుండి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## మంత్రి సవితాను కలిసిన జిల్లా కురవ సంఘం నేతలు



సుండుపల్లి మేజర్ న్యూస్ రాష్ట్రంలో నూతన బీసీ మంత్రిగా బాధ్యత స్వీకరిం చిన సవితమను విజయవాడలో గురువారం అన్నమయ్య జిల్లా కురవ సంఘం నేత మంగిర సురేష్ మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా కురవ సంఘం నాయకులు పాల్గొన్నారు

## దివ్యాంగుల పెన్షన్ ఆరువేలకు పెంపుపై హర్షాతిరేకాలు

### చంద్రబాబు,మందకృష్ణ,పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం



మదనపల్లె,మేజర్ న్యూస్ : విహెచ్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ,రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి మేరకు దివ్యాంగుల పెన్షన్ 3 వేల నుండి 6 వేల రూపాయలకి పెంచిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలుపుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి, చెవిటి, మూగ సంఘం, ఎంఆర్పిఎస్ నాయకులు, కార్యకర్తలు సీఎం చంద్రబాబు, మంద కృష్ణ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,స్థానిక శాసన సభ్యులు షాజహాన్ బాషాల చిత్రపటాలకు పూలవర్షం కురిపించి, మిఠాయిలు పంచుతూ పాలాభిషేకం చేసి సంబరాలు చేసుకున్నారు.విహెచ్పిఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు షేక్ మౌలాలి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యంఎస్పి జాతీయ నాయకులు ఎస్.నరేంద్ర బాబు మాదిగ,విహెచ్పిఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు మౌలాలి,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రవి మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్రం లో లేనివిధంగా వికలాంగుల సమస్యలపై మందకృష్ణ నాయకత్వంలో అలుపెరుగని పోరాటం చేసి 2వందల పెన్షన్,3వేలకు పెంచే విధంగా గత ప్రభుత్వంలో పోరాడిందని తెలిపారు. చంద్రబాబు అధికారం లోకి వస్తే 6 వేల కు పెంచుతానని హామీ ఇచ్చారని, నేడు అధికారం లోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ పెంచడం చంద్రబాబులోని మానవత్వాన్ని, మందకృష్ణలోని పోరాటాన్ని గుర్తు చేస్తున్నదన్నారు. కార్యక్రమం లో నాయకులు చంద్ర, సునీల్,రాజు, సుబ్రహ్మణ్యం,వెంకటేష్,మధు కుమార్, పప్పిరెడ్డి, సీవీ రమణ, కిరణ, పద్మనాభం, చంద్రశేఖర్, ఆరేటి మోహన్,కో-ఇంచార్జి మనోహర్, రమణ క్రిష్, నాగ, నాగరాజు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభకు నగదు ప్రోత్సాహం



పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండల కేంద్రంలోని ఎస్ బి వి డి సభా హైస్కూల్ పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురు విద్యార్థులకు భోగా వెంకట రామయ్య 31 వేల రూపాయల నగదు ప్రోత్సాహ బహుమతులను అందజేశారు. కే హరిప్రియ, ఎం ఐశ్వర్య, సంకీర్తన, హిమ బిందు, రమ్య అనే విద్యార్థినిలకు ఈ నగదు ప్రోత్సాహాలను అందజేశారు. విద్యాసంస్థల అధినేత నూకల శ్రీరాములు మాట్లాడుతూ పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించిన వారికి ఉన్నత చదువులు కోసం దాతలు సహాయం చేయడం చాలా మంచి పరిణామం అని, ప్రతి ఒక్కరూ పేద విద్యార్థులకు సహాయం అందిస్తే వారు భవిష్యత్తులో మరింత గొప్పగా చదువులో రాణించగలరని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థి ప్రతాపరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అద్దేపల్లి బాలాజీ రాజు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు ఎస్ఈబి పరిధిలో ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమంగా తరలించే వాహన చోదకులపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఈబి సీఐ రామ్మోహన్ విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్నారని అలాంటి వారిపై కఠినచర్యలు భారీ జరిమానా చెల్లించాల్సి ఉంటుందని అన్నారు.వచ్చే1వ తేది నుంచి కొత్త ఇసుక పాలసీ విధానం రానుందన్నారు.ఎవరైనా ఇసుక అక్రమంగా తరలిస్తున్నట్లు తెలిస్తే 94417 54500 నంబర్ ద్వారా తమకు సమాచారం అందించాలన్నారు.

# ప్రొద్దుటూరులో భూపందారం

## వెలుగులోకి వస్తున్న సబ్ రిజిస్టర్ రామలక్ష్మి వ్యవహారం

### పాపంలో రెవెన్యూ హస్తం .... పోలీసుల పంచాయతీ

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ సిరిపురం అయిన ప్రొద్దుటూరు పట్టణంలో స్థలాలకు విపరీతమైన గిరాకీ ఉంది. ఎక్కడ స్థలం కనిపించిన భూఅక్రమార్కులు యదేచ్ఛగా వాలిపోతారు. భూ దందాలు వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో యదేచ్ఛగా సాగాయి. రెవెన్యూ శాఖ, రిజిస్టర్ శాఖ,పోలీస్ శాఖల త్రిముఖ కయికతో పట్టణంలో ఇంచ్ స్థలం కూడా లేకుండా భూకబ్జాదారులు రాజకీయ నాయకుల ప్రాబల్యంతో ఆక్రమించుకుని సొమ్ము చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ప్రొద్దుటూరు పట్టణంలోని ద్వారకా నగర్ ప్రాంతంలో 258/1 సర్వే నెంబర్ లో కోట్ల ఖరీదు చేసే 36 సెంట్లు స్థలాన్ని 16 మందికి ఒక్కొక్కరికి రెండు సెంట్లు చొప్పున 2003లో నాటి సబ్ రిజిస్టర్ రామలక్ష్మి రిజిస్ట్రేషన్ చేశారు. వాస్తవానికి ఇది ప్రభుత్వ స్థలం. అయితే జగన్మోహన్ రెడ్డి పాలనలో అనుభవదారులకు, చుక్కల భూములకు హక్కులు ఇచ్చే విధంగా జీవో జారీ చేశారు. అయినా ఇప్పటికీ ఈ స్థలాన్ని ప్రభుత్వ స్థలంగానే రెవెన్యూ రికార్డులో ఉంది అని రెవెన్యూ అధికారులు చెపుతున్నారు. అయితే ఈ స్థలంలో తాను ఎంజాయ్మెంట్ చేస్తున్నట్లు లక్ష్మీరెడ్డి అనే వ్యక్తి 16 మందికి ఒక్కొక్కరికి రెండు సెంట్ల చొప్పున రిజిస్టర్ చేయించాడు. అప్పటికే సబ్ రిజిస్టర్ రామలక్ష్మి పై అవినీతి ఆరోపణలు విపరీతంగా ఉన్నాయి. ఆమె హయంలో ప్రొద్దుటూరులో జరిగిందంతా అక్రమ రిజిస్ట్రేషన్ లే.నాటి ఎం.ఆర్ .ఓ.నజీర్ బాషా హయాంలో ఇలాంటి భూదందాలకు తన వంతు సాయం చేసేవారు. అయితే రికార్డ్ పరంగా తాను ఇరుక్కోకుండా పని కానిచ్చేవారు. ప్రస్తుతం హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కరుణాకర్ యాదవ్ ఈ విషయాన్ని బయటపెట్టారు.దాంతోముని రెడ్డి అనే వ్యక్తి రిజిస్ట్రార్ రామలక్ష్మి పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.అయితే కేసు నమోదు చేయాల్సిన పోలీసులు స్టేషన్లో పంచాయతీ చేస్తున్నారు.ఇప్పటికే రిజిస్టర్ చేయించుకున్న ఎనిమిది మంది నుంచి రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేయించారు.కేసు నమోదు చేయ కుండా కనీసం రిజిస్ట్రార్ను విచారించకుండా పంచాయతీ చేయడంపై ఈ వ్యవహారంలో పోలీసుల పాత్ర ఉందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రిజిస్ట్రార్ రామలక్ష్మి చరిత్ర ఇలాంటి అక్రమ రిజిస్ట్రేషన్ల ల పుట్ట. .ఇలాంటి అక్రమ రిజిస్ట్రేషన్ ల కారణంగా ప్రొద్దుటూరు నుంచి ఆమె సస్పెండ్ అయింది.ప్రస్తుతం మళ్ళీ ఇప్పుడు బద్వేల్ లో రిజిస్ట్రార్ గా చేస్తోంది. అడ్డు అదుపు లేక పోవడంతో పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేట్ భూముల్లో అక్రమ రిజిస్టర్ లు,డబుల్,త్రిబుల్ రిజిస్టర్లు జరిగాయి. రాజకీయ అండతో ఐదు గ్రూప్లు ఇలా భూదందాలు చేస్తున్నారు. ప్రైవేట్ భూములయితే డబుల్ రిజిస్టర్ చేయించుకుని అసలు యజమానిని బెదిరించి లక్షల్లో డబ్బు వసూలు చేసేవారు. ఇలాంటి అక్రమార్కులకు రాజకీయనాయకులు, నాటి ఎమ్మార్వో, రిజిస్ట్రార్ల అండదండలు పుష్కలంగా ఉండడంతో అక్రమార్కులు రెచ్చిపోయేవారు. అసలు యజమానులు పోలీసుల వరకు వెళ్తే చెన్నంపల్లె పంచాయతీ పేరుతో మామూళ్లు తీసుకుని కేసు సమాప్తం చేసేవారు. అక్రమాలకు పాల్పడిన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## టిడిపి నాయకులు తిరుమల పాదయాత్ర



ములకలచెరువు, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్య మంత్రిగా ఎన్నిక అయ్యారని తిరుమలకు పాదయాత్ర చేస్తున్న సందర్భం గా తంబళపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ దాసరిపల్లి జయచంద్రారెడ్డి పాద యాత్రను జెండా ఊపి శ్రీనాథ్ రెడ్డి ఇంటివద్ద నుండి ప్రారంభించారు. అయన సొంత గ్రామ పంచాయితీ నుండి 60 నాయకులతో కలిసి తిరు మలకు పాదయాత్ర ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు మంత్రి గిరిధర్ రెడ్డి, తులసీదర్ నాయుడు, పాలగిరి సిద్ద,కేవి రమణ, పూస చంద్ర మోహన్ రెడ్డి, రాజారెడ్డి,డి ఆర్ వెంకటరమణ రెడ్డి, సురేంద్ర, వైజి రమణ, శివరాం నాయుడు, ప్రసాద్ రెడ్డి, రెడ్డప్పరెడ్డి, మస్తాన్ రెడ్డీ, భూమి రెడ్డి, నజీర్, ఆలం వలీ, దయ్యాల శీన, శివలింగ రెడ్డి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల కోసమే మా ప్రభుత్వం

### బీజేపీ నాయకులు శశిభూషణ్‌రెడ్డి



కడప ఐటిఐ మేజర్ న్యూస్ పేద ప్రజల కోసం ప్రధాని నరేంద్ర మోడీ అహర్నిశలు పాటు పడుతున్నారని, నరేంద్రమోడీ మూడవ సారి ప్రధానిగా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు.ప్రపంచ యోగా దినోత్సవం ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని బిజెపి కడప జిల్లా అధ్యక్షులు వంగల శశి భూషణ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ యాదవ్ తెలిపారు. కడప జిల్లా బిజెపి కార్యాలయంలో జిల్లా సమీక్ష సమావేశం జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శశి భూషణ్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు బట్టి బిజెపికి ప్రజల్లో జనాదరణ పెరిగిందన్నారు. పేదల కోసం బిజెపి ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. ప్రజల కష్టాలు పార్టీ దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే ప్రజల వద్దకు వెళ్లి పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాలకృష్ణ యాదవ్, లక్ష్మీనారాయణ రెడ్డి, ఉట్టి శ్రీనివాసులు, చలపతి, కందుల మురళీమోహన్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బిజెపి జిల్లా కోశాధికారి సతీష్, ముకుంద స్వామి, రామసుబ్బారెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు పవన్ కుమార్, బిజెపి నాయకులు శ్రీనివాసులు రెడ్డి, పాలెం సురేష్ రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, ఓబులేసు, అమర్నాథ్‌రెడ్డి, రంగప్రసాద్, వెంకటసుబ్బయ్య, సుదర్శన్ రెడ్డి, నాగేంద్ర, సురేంద్ర, లక్ష్మణరావు, వెంకట సుబ్బారెడ్డి, గజ్జల రామక్రిష్ణారెడ్డి, హరి, బాను ప్రకాష్ అనంతకేశవ, కేశవ, జిల్లాలోని నాయకులు కార్యకర్తలు మహిళ నాయకులు జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు ఎస్.భవానిరెడ్డి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## నీట్ పరీక్షపై సమగ్ర విచారణ చేపట్టాలి : ఎస్ఎఫ్ఐ

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ నీట్ పరీక్షలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరపాలంటూ పోరుమామిళ్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిరసన తెలుపుతూ ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వీరపోగు రవి మాటాడుతూ దేశం మొత్తం ఒకే పరీక్ష ఉండాలని విద్యార్థులపై ఒత్తిడిని పెంచింది. ఇది పూర్తిగా రాష్ట్రాల హక్కులను కలరాయడమే అవుతుందని ఎస్.ఎఫ్.ఐ తెలుపుతుంది. నేషనల్ టెస్ట్ ఏజెన్సీ నిర్వహించిన పరీక్షలన్నీటిపై విచారణ జరిపించాలి. పరీక్ష నిర్వహణలో వైఫల్యం చెందినందుకుగానుఈ ఏజెన్సీని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ నాయకులు వంశీ, తరుణ్, పవన్, ప్రేమ్, విజయ్ పాల్గొన్నారు.


## పబ్లిక్ మరియు పోలీసు నోటీసు

మదనపల్లిలోని గౌరవ జూనియర్ డివిజన్ కోర్టులో డీసీ అన్నీ మోసెస్ (నేషి )మాపై ఓఎస్ కింద కేసు నమోదు చేసి న్యాయపోరాటం చేసినట్లు మా దృష్టికి వచ్చింది. నం: 167 ఆఫ్ 2024 26.02.2024న, నిషేధం కోరుతూ. నిషేధాన్ని తిరస్కరించినప్పటికీ, STATUS QUO కొనసాగించాలని కోర్టు ఆదేశించింది. తదనంతరం, 17.04.2024న, డి.సీ అన్నీ మోసెస్(నేషి) మరియు అతని సహచరులు, కార్లు మరియు మోటార్ సైకిళ్లలో 70 మంది వ్యక్తులతో కలిసి, మదనపల్లెలోని శానిటోరియంలో ఉన్న మా ఆస్తిలోకి అక్రమంగా చొరబడ్డారు.

ఈ అక్రమ చొరబాటు సమయంలో, వారు కిటికీలు మరియు తలుపులు పగలగొట్టడం, బలవంతంగా తాళాలు తెరవడం మరియు మా వస్తువులను బలవంతంగా తొలగించడం వంటి మా ప్రాంగణానికి తీవ్ర నష్టం కలిగించారు. వారు మాపై మరియు అనాథాశ్రమంలో మా సంరక్షణలో ఉన్న పిల్లలపై హింసను ప్రేరేపిస్తూ బెదిరించారు, వెంటనే ఆస్తిని ఖాళీ చేయమని మమ్మల్ని బలవంతం చేశారు. 18.04.2024న, మేము తాలూకా పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేసాము, వారు ప్రాంగణానికి తాళాలు సేకరించినప్పటికీ, నేటికీ ఎటువంటి చర్య తీసుకోలేదు. డి.సీ. అన్నీ మోసెస్ (నేషి )పై FIR నమోదు చేయలేదు లేదా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎటువంటి చర్యలు తీసుకోలేదు

ఈ సంఘటనల దృష్ట్యా, న్యాయాన్ని సమర్థించడంలో చట్టాన్ని అమలు చేయడంలో వైఫల్యం కారణంగా, మేము చట్టపరమైన మార్గాల ద్వారా ఉపశమనం పొందవలసి వచ్చింది. మేము జోక్యం చేసుకుని న్యాయం చేయాలని వేడుకుంటూ 10.05.2024న ఏ.పి . హైకోర్టులో 2024 నాటి నం.11815 రిట్ పిటిషన్‌ను దాఖలు చేసాము. పరిస్థితి తీవ్రతను గుర్తించిన హైకోర్టు తదుపరి ఆదేశాలు వచ్చే వరకు యథాతథ స్థితిని కొనసాగించాలని ఆదేశిస్తూ సంబంధిత పక్షాలన్నింటికీ నోటీసులు జారీ చేసింది.

విచారకరంగా, మదనపల్లె కోర్టు మరియు ఏ.పి. హైకోర్టు రెండు స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, డి.సీ. అన్నీ మోసెస్ (నేషి) సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు తాలూకా పోలీసుల మద్దతుతో, మా ఆస్తిని అక్రమంగా ఆక్రమించడం కొనసాగించారు. కోర్టు ఆదేశాలను ఈ స్పష్టమైన ఉల్లంఘనతో పాటుగా సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, ప్రాంగణానికి రంగులు వేయడం మరియు అనధికారిక "ట్రినిటీ ఇంగ్లీషు మీడియం స్కూల్" కోసం బోర్డులను ఏర్పాటు చేయడం వంటి విధ్వంసకర చర్యలు కూడా ఉన్నాయి

ఈ సంస్థలో తమ పిల్లలను చేర్పించడం గురించి తల్లిదండ్రులందరూ అత్యంత అప్రమత్తంగా మరియు వివేకంతో వ్యవహరించాలని మేము దీని ద్వారా హెచ్చరిస్తున్నాము. డి.సీ.అన్నీ మోసెస్ (నేషి )మరియు అతని సహచరుల చర్యలు కోర్టు ధిక్కారం మరియు క్రిమినల్ నేరం. హామీ ఇవ్వండి, బాధ్యులు తగిన చట్టపరమైన పరిణామాలను ఎదుర్కొంటారు.

సంబంధిత పౌరులందరూ ఈ పరిణామాలను గమనించాలని మరియు చట్టబద్ధమైన పాలనను సమర్థించడంలో మాతో నిలబడాలని మేము వేడుకుంటున్నాము. మన పిల్లల భవిష్యత్తు మరియు మన న్యాయ వ్యవస్థ యొక్క సమగ్రత న్యాయం మరియు న్యాయం పట్ల మన సమిష్టి నిబద్ధతపై ఆధారపడి ఉంటుంది

**వ్యవస్థాపకుడు & ఛైర్మన్,ఆడమ్ చిల్డ్రన్ ఛారిటబుల్ ట్రస్ట్,
ఆరోగ్యవరం, శానిటోరియం, మదనపల్లె**

# నీట్ పరీక్షపై జరుగుతున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలి:ఎస్ఎఫ్ఐ

## నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)ను రద్దుచేయాలి




రాజంపేట, మేజర్ న్యూస్ : నీట్ పరీక్షపై జరుగుతున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఏ) ను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమణ డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష మరలా నిర్వహించాలని కోరుతూ గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమణ మాట్లాడుతూ నీట్ యూజీ 2024 ఫలితాల్లో హర్యానాకు చెందిన ఒకే పరీక్షా కేంద్రంలో ఏడుగురు విద్యార్థులకు ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ రావడం, వారందరికీ 720 కి 720 మార్కులు రావడంతో ఎన్నో అనుమానాలు తలెత్తుతున్నాయన్నారు. అదే కేంద్రంలో పరీక్ష రాసిన జాన్వీ అనే విద్యార్థిని 179 ప్రశ్నలను అట్టెంప్ట్ చేయగా అందులో 163 సరి అయ్యాయని., ఆమెకు 636 మార్కులు రావాల్సి ఉంటే 720 కి 720 ఎలా వచ్చాయంటూ ప్రశ్నలు లేవనెత్తుతున్నాయన్నారు. ఎంతో మంది విద్యార్థులకు సాధ్యం కాని విధంగా 718, 719 మార్కులు ఎలా వస్తాయని ప్రశ్నించారు. ఈ నీట్ వివాదంపై ఎన్టీఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) వివరణ ఇస్తూ పరీక్షలో సమయం కోల్పోయినట్లు నివేదించిన అభ్యర్థులకు గ్రేస్ మార్కులు ఇవ్వడం వల్ల 718, 719 మార్కులు వచ్చాయని, మరియు ఒక ప్రశ్నకు రెండు సరైన సమాధానాలు ఉండటం వల్ల రెండు ఆప్షన్లు సరైనవిగా ప్రకటించి.. 44 మంది అభ్యర్థుల మార్కులు 715 నుంచి 720కి పెరిగాయని వివరించిందని., కానీ కొంత మంది విద్యార్థులకు 100 పైగా గ్రేస్ మార్కులు కలిపారని తెలిపారు. ఇదిలా వుంటే మొదటి సారి జూన్ 14 తారీఖున ఫలితాలు విడుదల చేస్తామని ప్రకటించి ఎన్నికల లెక్కింపు రోజు జూన్ 4 న పరీక్షా ఫలితాలు విడుదల చేయటంతో ఎన్నో సందేహాలు లేవనెత్తాయన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్య కేంద్రీకరణలో భాగంగా నీట్ పరీక్షను తీసుకువచ్చి విద్య ప్రైవేటీకరణ చేస్తుందని ఆరోపించారు. దేశం మొత్తం ఒకే పరీక్ష ఉండాలని విద్యార్థులపై ఒత్తిడిని పెంచిందని, ఇది పూర్తిగా రాష్ట్రాల హక్కులను కలరాయడమే అవుతుందని అన్నారు. నేషనల్ టెస్ట్ ఏజెన్సీ నిర్వహించిన పరీక్షలన్నిటిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పరీక్ష నిర్వహణలో వైఫల్యం చెందినందుకుగాను ఈ ఏజెన్సీని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు యుగంధర్, సురేష్ , శంకర, రామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రెవిన్యూ దినోత్సవం..




ములకలచెరువు, మేజర్న్యూస్: ములకలచెరువు తాసిల్దారు వారి కార్యాలయంలో గురువారం రెవెన్యూ దినోత్సవం సందర్భంగా మండలంలోని విశ్రాంతి గ్రామ రెవెన్యూ అధికారి సోంపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ లక్ష్మీ నారాయణ శర్మ మరియు వేపూరికోటకు చెందిన సిద్ధారెడ్డి లకు రెవెన్యూ దినోత్సవం సందర్భంగా తాసిల్దార్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో వారికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మండలంలో పనిచేసి రైతుల నుండి ప్రశంసలు అందుకున్న రిటైర్డ్ అధికారులను విధి నిర్వహణలో వీరిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు భాస్కరనాయక్, నజీర్ భాష మరియు డిప్యూటీ తాసిల్దార్ హరికుమార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వీరాంజనేయులు, మండల సర్వేయర్ శ్యామల,సీనియర్ అసిస్టెంట్ చంద్ర,జూనియర్ అసిస్టెంట్,గ్రామ రెవెన్యూ అధికారులు,గ్రామ రెవెన్యూ సహాయకులు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

**తంబళ్లపల్లె:**

తంబళ్లపల్లె తాసిల్దార్ కార్యాలయంలో గురువారం తాసిల్దారు బ్రహ్మయ్య ఆధ్వర్యంలో రెవిన్యూ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని ప్రతి వ్యక్తికి రెవిన్యూ సమస్యలే కీలకమని రెవిన్యూ అధికారులు పెద్ద మనసుతో నిస్వార్థంగా సమస్యలు పరిష్కరించి ప్రజల ఆదరాభిమానాలు పొంది కీలక పాత్ర పోషించాలని, రెవిన్యూ కి సంబంధించి ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు పాస్ బుక్కుల పంపిణీ, భూ సమస్యల పరిష్కారం, విద్యార్థులకు సర్టిఫికెట్లు మంజూరు, ఎన్నికల నిర్వహణ తదితర సమస్యలపై తంబళ్లపల్లి రెవెన్యూ సిబ్బంది చేసిన కృషిని కొనియాడుతూ రాబోయే కొత్త ప్రభుత్వంలో సైతం ఇదే తరహాలో విధి నిర్వహణలో తమ సచ్చీలతను నిరూపించుకొని రైతులు, కక్షిదారుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించి వారి నుండి మంచి పేరు తెచ్చుకోవాలని హితవు పలికారు. అనంతరం తంబళ్లపల్లి మండలంలో పనిచేసి రైతుల నుండి ప్రశంసలు అందుకున్న రిటైర్డ్ విఆర్ఓ గంగులప్ప, నిజాయితీకి నిలువుటద్దం గా నిలిచిన తంబళ్లపల్లి వీఆర్ఏ ప్రసాద్ ను తాసిల్దార్ తో పాటు రెవెన్యూ సిబ్బంది ఘనంగా సత్కరించి విధి నిర్వహణలో వీరిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ డి టి మౌలా, వీఆర్వోల సంఘం అధ్యక్షుడు పూజారి వెంకటరమణ, సంఘ కార్యదర్శి రమణ, మండలంలోని వీఆర్వోలు, వీఆర్ఏలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కొవ్వూరు బాల చంద్రారెడ్డి మరణం తీరని లోటు : మాదాసు మురళీ



ప్రొద్దుటూరు, మేజర్న్యూస్ : స్థానిక బిజెపి సీనియర్ నాయకుడు కొవ్వూ రు బాల చంద్రారెడ్డి మరణం తీరని లోటు అని జన సేన పార్టీ నాయకుడు మాదాసు మురళీ పేర్కొన్నారు. బాలచంద్రారెడ్డి ప్రొద్దుటూరు పట్టణ అభి వృద్ధి కోసం ఎప్పుడు పరితపించే వాడు అని, పట్టణ ప్రజలకు నీటి కొరత లేకుండా చూడలని పెన్నా నది తిరణ స్టోరేజ్ నిర్మించాలని, మదురు కాలువా శుభ్రత కోసం, దోమల నివారణ కొరకు ఇలా , పట్టణ అభివృద్ధి కొరకు ఎన్నో పోరాటాలు చేసిన అలుపుఎరుగని ఏకైక వ్యక్తి మన మధ్య లేక పోవడం బాధాకరమన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యు లకు నా ప్రగాఢ సానుభూతి తెలుపు తున్నట్లు ఆయన వ్యక్తం చేశారు.

# ఆదినారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించిన టిడిపి సీనియర్ నాయకులు నాగినేని రమేష్ నాయుడు



ఓబులవారిపల్లి మేజర్న్యూస్: ఓరంపాడు ఆదినారాయణ వర్ధంతిని సందర్భంగా ఆదినారాయణ కుమారుడు ఉపేంద్ర సుధీర్ వారి కుటుంబ సభ్యులను ఓబులవారిపల్లె సీనియర్ నాయకులు నాగినేని రమేష్ నాయుడు పరామర్శించి ఆదినారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు వెంకటరమణ సుబ్బరాయుడు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంగంపేట సచివాలయాన్ని సందర్శించిన ఎంపీడీవో



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: సచివాలయాలు సందర్శనలో భాగంగా గురువారం ఉదయం 10 గంటల ఎంపీడీవో కుళాయి స్వామి సచివాలయాల సందర్శనలో భాగంగా మంగంపేట ఎంపీడీవో కుళాయి స్వామి సందర్శించి రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా అందరూ బయోమెట్రిక్ హాజరు వేయాలని అదేవిధంగా విధుల ముగించే సమయం సాయంత్రం 5 గంటలకు బయోమెట్రిక్ హాజరు వేసి కార్యాలయమును వదిలి వెళ్ళవలెనని తెలియజే యడమైనది ఇంకా ఈ సర్వీసెస్ కు సంబంధించి ప్రతి సచివాలయము రోజుకు ఈ సర్వీసెస్ 20 చొప్పున చేయవలెనని తెలియజేయడమైనది సచివాలయ సిబ్బంది ప్రజలకు కావలసిన కార్యాలయ పనులను అన్నిటిని వెనువెంటనే సమకూర్చవలసినదిగా తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో భాను ప్రకాష్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్యాకేజి స్టార్ ఎవరో ప్రజలందరికీ తెలుసు..!

## కర్నాటి వెంకటరెడ్డి ప్యాకేజి స్టార్ అని నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు...

## కర్నాటి వెంకటరెడ్డి పై త్రివ స్థాయిలో వీరుచుకుపడ్డ టిడిపి నాయకులు..



కాశినాయన మేజర్న్యూస్ : మీరు రాజకీయ నాయకులా..లేక ప్యాకేజి స్టార్స్ నా, మీరెంత రేటుకు ఆముడు పోతారనేది అందరికితెలుసు,మీలో నిజాయితీ అనేది వెతికినా ఉండదని అందరికి తెలిసిన విమర్శలు చేస్తే ఏమనాలో అదిమీరే చెబితే బాగుంటుందని తెలుగుదేశం పార్టీ నేతలు కర్నాటి వెంకటరెడ్డి పై మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో కాశినాయన, పోరుమామిళ్ళ మండలాలకు సంబంధించిన తెలుగుదేశం పార్టీనేతలు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీకి వెన్నుపోటు పొడిచిన నరసాపురంకు చెందిన వెంకటరెడ్డి పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 19వతేది కొంతమంది అనామకులతో ఇంట్లో కూర్చొని రాసిన స్క్రిప్ట్ చదివించి ఉన్న గౌరవం పోగొట్టుకున్నారన్నారు. కలసపాడు, పోరుమామిళ్ళ కాశినాయన మండలాలకు చెందిన టిడిపి నాయకుల పేర్లు చెప్పి విమర్శించడం జరిగిందన్నారు. టిడిపి పార్టీలో వుంటూ"అహర్నిశలు కష్టపడి నీతి నిజా యితిగా పనిచేసే నాయకులను చోటామోటా అనడం సరికాదన్నారు.ఇలా అయితే మీ చరిత్ర బట్టబయలు చేస్తామన్నారు. ప్రతి ఎన్ని కలలోఎవరో ఒకరి దగ్గర ఎంతో కొంత ప్యాకేజి కి అమ్ముడుపోయి నీ కుంటుబ గౌరవాన్ని పోగొట్టుకోవడం అందరికి తెలుసు అన్నారు.బద్వేలునియోజక వర్గంలో ఉపఎన్నికల్లో బై ఎలక్షన్ లో బజెపి నుండి ఎంత ప్యాకేజీ తీసుకున్నాడో వెళ్ళి మీ ప్యాకేజీ స్టార్ ని అడగండని తెలుగుదేశం పార్టీనాయకులు శ్రీనివాసులురెడ్డి, వెంకటసుబ్బయ్య, రమణారెడ్డి, సుబ్బారెడ్డి, రోహిత్ రెడ్డిలు మండిపడ్డారు. బేస్మెంట్ మీద రాజకీ యాలు చేసే నీకు మా నాయకుల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.నరసాపురం సర్పంచ్ ను గెలిపించాననిగొప్పలు చెప్పుకోవడం కాదు “ సర్పంచి దగ్గర ఎంతడబ్బులు వసూలు చేశావో అందరికి తెలుసు అన్నారు.ఎంపీటీసీ ఎన్నికల్లో వైస్సార్సీపీ నాయకులతో రెండు సార్లు లాలూచీ పడలేదా,జడ్పీటీసీ ఎన్నికల్లో వైస్సార్సీపీ వాళ్ళతో లాలూచీ పడి అమ్ముడుపోలేదా మళ్ళీ నీవు ఏవిదంగా నిజాయితీ పరుడువి అవుతావో చెప్పా లన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల లో అధిష్టానం ప్యాకేజి స్టార్స్ ను పక్కన పెట్టడంతో విజయమ్మమీద రితేష్ రెడ్డి మీద పిచ్చి ఆ మాటలు మాట్లాడు తున్నావు.వెంకటరెడ్డి సూటిగా ప్రశ్నిస్తు న్నాం వాళ్ళ ఏమి తెలియని అనామ కులతోమాట్లాడిం చడం కాదు మీకు ధైర్యంవుంటేబహి రంగ చర్చకు వస్తే, అంతేకాదు. మీరు ఎవరిని రమ్మంటే రమ్ము మీరు ఎంత నిజాయితీ పరులో తెలుస్తుందన్నారు. మీరే ఎక్కడికి రావాలోచెప్పాలన్నారు.ఇలాంటి వారిని అధిష్టానంవెంటనేపార్టీ నుండి బహిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బసిరెడ్డి రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ స్థలాలు ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదు

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ పట్టణంలోని మున్సిపల్ స్థలాలు ఆక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సి పల్ కమిషనర్ సారధ్యంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి అధికారులు ఎవరన్నది తమ కు తెలుసన్నారు. గతంలోలా కాకుండా వారంతా ఇప్పటికైనా తీరు మార్చు కోవాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏసిపి మునిరత్నం, శానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ పనితీరు మార్చుకోవాలని వారికీ సూచించారు. మున్సిపల్ స్థలాలు ఎవరు ఆక్రమించిన వదిలిపెట్టేది లేదని తెలిపారు. మున్సిపల్ కూరగాయల మార్కెట్ ఆధునికరణ పనులు, అభివృద్ధి పనులు ఎక్కడ ఆగవని, పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న వారు ఇతర శాఖల్లో విధులు నిర్వహించకూడదని వివరించారు. గురువారం సాయంత్రాని కల్లా వారంతా పారిశుధ్య విభాగాల్లో చేరాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవా లని కమిషనర్‌కు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పదో తరగతి ప్రతిభావంతులను అభినందించిన మానవతా సేవా సంస్థ



రాజంపేట, మేజర్ న్యూస్ ఈ ఏడాది మార్చిలో జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ప్రతిభా వంతులైన విద్యార్థులకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ 1000 రూపాయలు నగదు బహుమతి, జ్ఞాపిక, ప్రశంసాపత్రాలను అందజేసింది. సంస్థ కేంద్ర కమిటీ సభ్యులు కాకర్ల రాముడు, రాజంపేట చైర్మన్ తుంగా రమణారెడ్డి, అధ్యక్షులు లయన్ అబ్దుల్లా, కార్యదర్శి సురేష్, సభ్యులు వేణు గోపాల్ నాయుడు తదితరులు పట్టణంలోని మన్నూరు ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్.రూప శ్రీ, బాలికోన్నత పాఠశాలకు చెందిన షేక్ జైబాలను వారు సత్కరించి, సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రికి అభినందనలు తెలిపిన యల్లటూరు



రాజంపేట, మేజర్ న్యూస్ ఎన్డీఏ కూటమి ఎం.పి అభ్యర్థిగా ఎన్నికలలో విజయకేతనం ఎగురవేసి కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన భూపతిరాజు శ్రీనివాసవర్మను గురువారం హైదరాబాద్‌లో జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ యల్లటూరు శ్రీని వాస రాజు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు.

## మద్దతు ధర పెంపు హర్షణీయం

### ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



వేంపల్లె మేజర్ న్యూస్: ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంపును కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమని బిజెవైఎమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునిల్ కుమార్ వెల్లడించారు. గురువారం స్థానిక బిజెపి నేతలతో కలిసి ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ మద్దతు ధర పెంచడంపై వరి ధాన్యం క్వింటా రూ. 2300 లు చేరుతుం దన్నారు. దాదాపు 14 రకాల పంటలకు కనీస మద్దతు ధర లభించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. వరితో పాటు ఆవాలు, కందులు, పత్తి, మొక్క జొన్న, రాగి, జొన్న, పొద్దుతిరుగుడు తదితర పంటలకు మద్దతు ధర పెంపును కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. కేంద్రంలో మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నరేంద్రమోడీ పిఎం కిసాన్ నిధులు విడుదల చేసి, రైతులకు శుభవార్త చెప్పిన విధంగా, ఆయా పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించడం రైతులకు ఊరట కలిగిస్తోందన్నారు. రైతుల పట్ల మోడీ ప్రభుత్వం ఎప్పుడు ముందంజలో ఉంటుందని, అది మరోసారి నిరుపత మైందన్నారు. మద్దతు ధర పెంపు పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు పి.సుష్మా, జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ముక్కా కుటుంబం



పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండలం,గారాల మడుగు పంచాయతీ, సీతారాంపేట గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు శ్రీ గంగమ్మ తల్లి జాతరు హాజరైన రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆమెకు ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం వరలక్ష్మి మాట్లాడుతూ కూటమి అభ్యర్థి విజయంలో నియోజకవర్గంలోని ప్రతి ఓటర్ ఆశీస్సులతోపాటు అన్ని దేవతల ఆశీస్సులు ఉన్నాయని, సీతారాజంపేటలో గంగమ్మ తల్లిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని, అమ్మవారి దయతో గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, రైల్వే కోడూరు నియోజకవర్గంలో సరికొత్త అభివృద్ధి మొదలవబోతుందని చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమంతో పాటు, అభివృద్ధిని కూడా అందజేస్తుందని, ముక్కా కుటుంబం ఎల్లప్పుడూ ప్రజలకు సేవ చేసేందుకు ముందుంటుందని, ఏ సహాయం కావాలన్నా ఏ సమయంలోనైనా తమ ఇంటి తలుపు తెరిచే ఉంటుందని ఆమె తెలియజేశారు. తాము ఎంతో ప్రత్యేకంగా తీసుకున్న ఎన్నికలలో తమపై నమ్మకం ఉంచి తమ అభ్యర్థికి విజయం కట్టబెట్టిన రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలకు, ప్రతి గ్రామానికి తాము రుణపడి ఉంటామని, అభివృద్ధి చేసి ఆ రుణాన్ని తీర్చుకుంటామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోడా వెంకటరమణ, ఉమ్మడి నరేంద్ర, గుర్రం పెంచలయ్య, భూద గోపీనాథ్, పుత్తా శ్రీకాంత్, పుత్త వెంకట్ నాగేంద్ర. బత్తిన వేణుగోపాల్ రెడ్డి,శ్రీనాదం జగదీశ్వర్ రెడ్డి, ముక్కా రజనీకాంత్ రెడ్డి, ఆరే సుధాకర్, బియ్యాల రమణ, వెంకటేష్ ఆచారి, అన్నెపు మహేష్, వెంకటేష్ యాదవ్, డాక్టర్ వేణుగోపాల్, అరవ నాని, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలి



కెవిపల్లి మేజర్ న్యూస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు వైద్యులు మరియు ఫీల్డ్ సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కొండయ్య ఆదేశించారు. కంభం వారి పల్లె మండలం గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వగళ్ళ గ్రామపంచాయతీ నారమాకుల వడ్డిపల్లె గ్రామంలో నిర్వహించిన 104 వాహన సేవలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనంలోని వైద్య పరికరాలను, మందులను, రిజిష్టర్లను పరిశీలించారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన వయోజన బి.సి.జీ. టీకాల సెషన్ను సందర్శించి అర్హులైన అందరికీ టీకా అందే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సిబ్బంది హాజరు పట్టికను, రోగుల నమోదును, కాన్పుల వివరాలను పరిశీలించారు. ల్యాబ్ నందు మలేరియా, డెంగ్యూ, హైరిస్కు గర్భవతులకు నిర్వహించిన రక్త పరీక్షలకు సంబంధించిన రికార్డులను, స్టోర్స్ నందు మందుల నిల్వ మరియు నిర్వహణను తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ఫీల్డ్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కాన్పు చేయించుకునేందుకు ప్రోత్సహించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో వైద్యురాలు డాక్టర్ అర్చన, సామాజిక ఆరోగ్య అధికారిణి భాగ్యలక్ష్మి, జిల్లా కార్యాలయ అధికారి లక్ష్మీనారాయణ, సీనియర్ అసిస్టెంట్ గిరిధర్ రెడ్డి, సూపర్వైజర్ పురుషోత్తం, ఆరోగ్య సిబ్బంది మైత్రి సుధా, అలేఖ్య, ఉమాదేవి, రమణి, స్వర్ణలత, 104 వాహన సిబ్బంది వెంకటరమణ, ధరణి రెడ్డి మోహన్ పాల్గొన్నారు.

## 13ఎర్రచందనం దుంగలు స్వాధీనం



సుండపల్లి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా రాయవరం అటవీ ప్రాంతంలో కారుతో సహా 13 ఎర్రచం దనం దుంగలను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ ఆదేశాల మేరకు డీఎస్పీ చెంచుబాబు అధ్వర్యంలో ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐలు లింగాధర్, విశ్వనాథ్ టీమ్ లు తిరుపతి టాస్క్ ఫోర్సు కార్యాలయం నుంచి బుధవారం అన్నమయ్య జిల్లా రాయచోటి మీదుగా కూంబింగ్ చేపట్టారు రాయవరం అటవీ ప్రాంతంలోని సుండుపల్లి ఫారెస్ట్ బీట్ పరిధిలో సుండుపల్లి రోడ్డులో గంగోత్రి రస్తా వద్దకు చేరి అక్కడ వాహనాల తనిఖీలు చేపట్టారు. అర్ధరాత్రి సమయంలో సుండుపల్లి- సానిపాయ జంక్షన్ నుంచి రెండు మోటారు సైకిళ్లలో ముగ్గరు వ్యక్తులు వస్తూ, టాస్క్ ఫోర్సు సిబ్బందిని చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. ఆ ప్రయత్నంలో ఒక వ్యక్తి కిందపడి తలకు గాయం అయ్యింది. అతనితో పాటు, మరో వ్యక్తిని టాస్క్ ఫోర్సు సిబ్బంది పట్టుకోగలిగారు. వీరిని అనుసరిస్తూ వచ్చిన కారులోని వ్యక్తులు కారు ఆపేసి పారిపోయారు. కారులో వెనుక సీటును తొలగించి అందులో 13ఎర్రచందనం దుంగలను రవాణా చేస్తున్నట్లు కనుగొన్నారు. పట్టుబడిన వారిని తమిళనాడు వేలూరు జిల్లా కేవీ కుప్పంకు చెందిన శరత్ కుమార్ రవి (23), అదే జిల్లా అనైకట్టు తాలూకాకు చెందిన దేవరాజ్ గోవిందస్వామి (27)లుగా గుర్తించారు. సీఐ సురేష్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఆపరేషన్ లో అటవీ శాఖకు చెందిన డీఆర్ఓ రమేష్ బాబు, ఎఫ్ బీఓ లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు. ఆపరేషన్ లో పాల్గొన్న సిబ్బందికి ఎస్పీ శ్రీనివాస్ రివార్డులను సిఫారసు చేశారు.

## సకాలంలో విత్తన కాయలు పంపిణీ

కెవిపల్లి మేజర్ న్యూస్ పీలేరు కేవీ పల్లి మండ లాలలోని రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు సకాలంలో వేరుసెనగ విత్తన కాయలను పంపిణీ చేశారు ప్రారంభం లోనే భరోసా కేంద్రాలకు వేరు శనగ కాయలను సరఫరా చేశారు . ఆయా గ్రామాలలోని ఆర్ బి కె కేంద్రా లకు రైతులు తమ పాసుపుస్తకాలు ఆధార్ కార్డులను తీసుకెళ్లి బయోమెట్రిక్ ద్వారా వేలిముద్రలు వేసి సబ్సిడీ ధరలతో ముందుగా డబ్బు కట్టి రసీదును తీసుకున్న వెంటనే విత్తన కాయలను పంపిణీ చేశారు ఈ రెండు మండలా ల్లోని రైతులకు 31110 క్వింటాళ్లు కాయలను పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. గత సంవత్సరం కూడా ఇదే తరహాలో ఆ శాఖ అధికారులు సబ్సిడీ ధరలతో పంపిణీ చేశారు. వర్షాలు సరిగా పడనందున దిగుబడి 50 కూడా చేతికి రాక రైతులు చాలా నష్టపోయారు ఈ సంవత్సరం మే నెల నుండి ఇంతవరకు 312 మిల్లీమీటర్ల వర్షం పడటంతో రైతులు తమ తమ భూములలో వేరుశన గింజలు వేసుకొని సిద్ధమయ్యారు. ప్రతి సంవత్సరం సుమారు వెయ్యి ఎకరాలలో వేరుశనగ సాగు చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ రెండు మండలాలలో 50% విత్తనాలను వేశారు. గత నాలుగు రోజులుగా రాత్రిపూట వర్షాలు పడుతున్నాయి. భూమిలో తేమ ఎక్కువగా ఉండటంతో గింజలు వేయలేకపోతున్నారు రెండు రోజులు వర్షాలు పడకపోతే దుక్కి దున్నుకున్న రైతులు దిక్కులు చూడకుండా సంతోషంగా వేరుశన గింజలు వేసుకోనున్నారు .

## ట్రాన్స్‌జెండర్స్‌కు అవగాహన సదస్సు

### డిఎంహెచ్‌వో నాగరాజు




కడప ఐటిఐ మేజర్ న్యూస్ : జిల్లా న్యాయ సేవ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధ్వర్యంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ సహకారంతో ఈ రోజు స్థానిక కడప ప్రెస్ క్లబ్ నందు జిల్లా లో ఉన్న హిజ్రాలకు ఆరోగ్య అవగాహన, రక్త పరిక్షలు కార్యక్రమంలో ముఖ్య అతిధి గా విచ్చేసిన షైక్. బాబా ఫక్రుద్దీన్, జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ, సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శాఖ అధికారి యస్.రవిబాబు ప్రారంభించారు. షేక్. బాబా ఫకృద్దీన్, జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ, సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జ్ మాట్లాడుతూ ఈ మాసము గర్వించే నెలగా గుర్తించి పండుగ లాగా చేసుకోవడం సమాజంలో అందరిన్ని సమానంగా ఉండాలని ప్రతిఒక్కరిని కలుపుకోవాలని, న్యాయసంబంధిత సూచనలు, సలహాలు "త్రుఅంస్త్రవఅనవతీ ఒక్క హక్కులు మరియు విధులు వివరంగా చెప్పడం జరిగింది. చివరగా ఎటువంటి న్యాయ సంబందమైన వాజ్యాలు కొరకు ఉచిత న్యాయ సేవ సలహా కేంద్రాన్ని సంప్రదిన్చాలని కోరడమైనది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ హెచ్.ఐ.వి వ్యాదిగ్రస్తులు చట్టం దృష్టిలో అందరు సమానం అని వారికి 2017 సవరణ చట్టం అండగా ఉంటుందని తెలియజేశారు. 2019లో చట్టంలోని ముఖ్య అంశాలు వివరించడం జరిగింది. జిల్లా ప్రోగ్రాం అధికారి భాస్కర్ మాట్లాడుతూ ప్రణాళికా బద్ధమైన కార్యాచరణ రూపొందించి హెచ్ఐవి బాధితులకు, హెచ్ఐవి బారిన పడుతున్న వారికి ఉచితంగా పరీక్షలు, సేవలు, అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమా నికి విచ్చేసిన అతిథులు స్వచ్ఛంద సంస్థలు. ప్రజాప్రతి నిధులు పాజిటివ్ నెట్వర్క్, కేర్, జిల్లా (హిజ్రాస్) పాల్గున్నారు డిస్టిక్ సూపర్వైజర్, విజయ వంతం చేయడం జరిగింది.

## రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీటిని వెంటనే తొలగించాలి: సిపిఐ



కడప రూరల్, మేజర్‌న్యూస్: రోడ్డుపై ప్రవహిస్తున్న నీటిని తొలగించి శాశ్వత పరిష్కారంగా రోడ్లపైకి వర్షపు నీరు రాకుండా చర్యలు తీసుకోవాలి సిపిఐ నాయకులు కె.మునెయ్య కోరారు. గత పది సంవత్సరాలుగా 48వ డివిజన్ రామరాజు పల్లి హెూమి యోపతి కాలేజీకి వెళ్లే రోడ్డులో వర్షపు నీరు చిన్నపాటి వర్షానికి రోడ్డుపైన చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే నగరపాలక సంస్థ అధికారులు తూతూ మంత్రంగా చర్యలు తీసుకుంటూ సమస్యను పరిష్కారం చేయడం లేదని విమర్శించా రు.నేడు రోడ్డులో నిలిచిన వర్షపు నీటిని పరిశీలించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ అధికారులు తూతూ మంత్రంగా ట్యాంకర్ల ద్వారా వాటర్ ను తొలగిస్తున్నారు కానీ డ్రైనేజీ కాలువలు అక్రమాలు తొలగించి రోడ్లపైకి వర్షపు నీరు రాకుండా చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారు అన్నారు

## 22న బ్రౌన్ లైబ్రరీలో పుస్తకావిష్కరణ

కడప ఎర్రముక్కపల్లె మేజర్‌న్యూస్: నగరంలోని సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఈ నెల 22న విద్వాన్ కె.వి. రమణారెడ్డి రచించిన 'ప్రజ్ఞాన ప్రకాశిక' పుస్తకం ఆవిష్కరణ నిర్వహించనున్నట్లు రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్ధన రాజు తెలిపారు. సంస్థతో పాటు వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘంతో కలిసి నిర్వహిస్తున్న పుస్తకావిష్కరణలో భాగంగా అదే రచయిత రాసిన 'గీర్వాణి తిలకం గీతాంజలి' పుస్తకం పరిచయం కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభం కానున్న ఈ కార్యక్రమానికి వైవీయూ పాలకమండలి సభ్యుడు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అధ్యక్షత వహించనున్నారు. వైవీయూ వైస్ చాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్ పుస్తకాన్ని ఆవిష్కరించనున్నారు. విశిష్ట అతిథిగా ఆచార్య జి. శివారెడ్డి పాల్గొంటారని, ఆచార్య మేడిపల్లి రవికుమార్ పుస్తక సమీక్ష చేస్తారని, గజ్జల అశోక్ రెడ్డి పుస్తక పరిచయం నిర్వహిస్తారని తెలిపారు. గౌరవ అతిథులుగా బ్రౌన్ కేంద్రం సంచాలకులు ఆచార్య తప్పెట రామ ప్రసాద్ రెడ్డి, వైవీయూ పరీక్షల నియంత్రణాధికారి అచార్య నల్లపరెడ్డి ఈశ్వరరెడ్డి హాజరుకానున్నారు. ఆత్మీయ అతిథులుగా ఇంటాక్ కడప కన్వీనర్ లయన్ కె. చిన్నప రెడ్డి, సాహితీవేత్త డా. ఐఎల్ఎన్ చంద్రశేఖరరావు, రచయిత కె.వి. రమణారెడ్డి పాల్గొంటారని తెలిపారు.

## వార్డులలో సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

### వార్డు పర్యటనలో కమిషనర్ నరసింహారెడ్డి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ వార్డు పర్యటనలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డి గురువారం పురపాలక సంఘం పరిది నందు గలవెలమ వారి పల్లి గ్రామం నందు పర్యటిస్తూ వార్డులలో సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్ల పై నీరు నిలువకుండా కాలువల ద్వారా వెళ్ళే ఏర్పాటు చేయాలని సూచించారు.గ్రామం నందు అవసరమయిన ప్రతి చోట వీధి లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలో పిచ్చి మొక్కలు లేకుండా చేసి శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి ఉంచాలన్నారు.గ్రామం నందు నీటి సరఫరా గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం నందు కౌన్సిలర్ రంగనాయకులు, పబ్లిక్ హెల్త్ డి. ఈ.సురేంద్ర మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'మన చరిత' బులెటిన్‌ను ఆవిష్కరించిన వైవీయూ వీసీ



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: మన జిల్లా సంస్కృతి, వారసత్వ పరిరక్షణతో పాటు పర్యాటకాభి వృద్ధికి చరిత బులలెటిన్ దిక్సూచి లాంటిదని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ అన్నారు. భారత జాతీయ కళా సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్) ఆధ్వర్యంలో గురువారం ఆయన మన చరిత బులెటిన్ ను ఆవిష్కరించారు. నగరంలోని మానస ఇన్ సమావేశ మందిరంలో ఇంటాక్ కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఉపకులపతి మాట్లాడుతూ మన జిల్లాలో ఘనమైన వారసత్వ ప్రదేశాలు చారిత్రక కట్టడాలు విలక్షణమైన సంస్కృతి సంప్రదాయాలు ఉన్నాయన్నారు. వీటి పరిరక్షణకు ప్రభుత్వంతో పాటు ఇంటాక్ లాంటి సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. వారసత్వ సంపదను రక్షించుకోగలిగితే జిల్లా పర్యాటకంగా కూడా అభివృద్ధి చెంది ప్రభుత్వానికి ఆదాయం రావడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయన్నారు. సభకు అధ్యక్షత వహించిన కె.చిన్నపరెడ్డి మాట్లాడుతూ జిల్లా వారసత్వ సంపద సంస్కృతి సంప్రదాయాల రక్షణ విషయంలో ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించడంతో పాటు ఈ యజ్ఞంలో అందరినీ భాగస్వాములను చేసేందుకు ఈ బులెటిన్ కు రూపకల్పన చేశామన్నారు. ఇంటింటా ఇంటాక్ నినాదంతో ప్రతి ఇంటా మన చరిత ఉండేలా రచనలకు శ్రీకారం చుడుతున్నామన్నారు. సభ్యత్వం పెంచుకోవడంతో ముందడుగు వేయగలమన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంటాక్ ను జిల్లా నలుమూలల విస్తరింప చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. వైవీయూ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్.ఈశ్వర రెడ్డి మాట్లాడుతూ మన ఘనమైన సంస్కృతి సంప్రదాయాలతోనే మన దేశం విశ్వ గురువుగా నిలుస్తోంద న్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు బాలగొండు గంగాధర్, బోగాల కొండారెడ్డి, కె. రాఘవేంద్ర వర్మ, కొండూరు జనార్ధన రాజు, జోజిరెడ్డి, సంజీవరెడ్డి, గురు మోహన్ రెడ్డి, సుబ్బారెడ్డి, డాక్టర్ పుత్తా బాలి రెడ్డి, రాణి, మంజుల రెడ్డి, భారవి తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహం ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం.

చిన్నమండెం, మేజర్‌న్యూస్ : చిన్నమండ మండలంలో ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో ప్రవేశ కొరకు విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు సంక్షేమ వసతి గృహ అధికారి నూరుల్లా భాష తెలిపారు. ఇక్కడ ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ వసతి గృహంలో మూడో తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులకు అవకాశం ఉన్నదని దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని మంచి చదువులు చదువుకోవాలని ఆయన అన్నారు ఇందులో ఎస్సీలకు 70 సీట్లు బీసీలకు 9 సీట్లు ఎస్టీలకు ఐదు సీట్లు ఓబీసీలకు 12 సీట్లు ఓసీలకు నాలుగు సీట్లు కేటాయించడం జరిగిందని ఆయా కేటగిరికి చెందినటువంటి విద్యార్థులు దరఖాస్తులు చేసుకొని స్వస్థత గృహంలో ప్రవేశించాలని వార్డెన్ నూరుల్లా భాష కోరారు.

## వీధి దీపాలు లేక గ్రామాల్లో అవస్థలు పడుతున్న ప్రజలు

చిన్నమండెం మేజర్నేషన్ : మండలంలోని 13 గ్రామపంచాయతీలో అనేక చోట్ల గ్రామాల్లో వీధిలైట్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు రాత్రుల యందు బయటికి రావాలంటే చాలా కష్టంగా ఉన్నట్లు వారు తెలిపారు చీకటి ఉన్నందువల్ల పాములు మరియు తేలు తో భయ మేస్తూ చాలా ఇబ్బందులు పడుతున్నారు రాత్రి ఏందో బయటికి రావాలన్నా ఈ చీకటి వల్ల ఏ సమయానికి ఏమి జరుగునో అని గ్రామాలలో వీధి దీపాలు అమర్చి ఈ చీకటి బాధనుండి విముక్తి కలిగించాలని ప్రజలు వాపోతున్నారు

## నేడు నలుగు గంటల విద్యుత్ అంతరాయం

ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ : 132/33కేవీ ఒంటిమిట్ట సబ్ స్టేషన్లో మరమ్మత్తులు నిర్వహిస్తున్న కారణంగా రేపు 8:00 గంటల నుండి 12:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతున్నట్లు ఒంటిమిట్ట విద్యుత్ డీ. ఈ.ఈ మురలీధర్ రెడ్డి గురువారం మండల ప్రజలకు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంటిమిట్ట సబ్ స్టేషన్ పరిధిలో వున్న 33/11కే వి ఎస్‌కే ఆర్, ఒంటిమిట్ట, సాలాబాద్,మంటపంపల్లి, పాటూరు సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో రేపు విద్యుత్ అంతరాయం కలుగుతున్నట్లు కావున ప్రజలు సిబ్బందికి సహకరించాలని కోరారు.

## పాత కడప దళితుల భూ సమస్యను పరిష్కరించాలి

### రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి



కడపరూరల్, మేజర్‌న్యూస్: పాత కడప దళితులకు కేటాయించిన భూముల వివాదాస్పదంగా తయారైన నేపథ్యంలో వాటిని పరిశీలించిన రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి బృందం గురువారం పాత కడప దళితులతో కలిసి ఆ ప్రాంతం పరిశీలించటం జరిగింది. ఈ సందర్భంగారాయలసీమ కమ్యూ నిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి కి దళితులు వాళ్ళ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తక్షణమే దళితులకు సంబంధించిన భూముల సమస్యను పరిష్కరించి వాళ్లకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి మక్బూల్ బాషా ఖాసిం రాయలసీమ ట్రేడ్ యూనియన్ నాయకులు గంగన్న అజయ్ దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం నాయకులు వెంకటేష్ ఓబులేష్ ఓబయ్య బాధితులు పాల్గొన్నారు.

## షిరిడి సాయిబాబా ఆలయంలో అన్నదానం



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పార్నపల్లి రోడ్డు నందు కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామి వారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ మొక్కలు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ అన్న ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి తోనే కమలాపురం నియోజకవర్గం అభివృద్ధి

### ఎమ్మెల్యేకు పెద్దచెప్పాలి యువత ఘనంగా సన్మానం



కమలాపురం, మేజర్‌న్యూస్ : నియోజకవర్గంలో అభివృద్ధి పుత్తా కుటుంబంతోనే అఖండ మెజార్టీతో గెలిచిన పుత్తా కృష్ణ చైతన్య రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎస్సీ సెల్ అధ్యక్షుడు నామాల రఘునాథ్, కమలాపురం మండల పరిధిలోని పెద్దచెప్పలి గ్రామానికి చెందిన యువత గురువారం కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిని కలిసి గౌరవపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నామాల రఘునాథ్ మాట్లాడుతూ కమలాపురం నియోజకవర్గం పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించడం మాకు చాలా ఆనందకరమన్నారు, అధికారంలో ఉన్న లేకున్నా ప్రజలకు అండగా నిలిచిన కుటుంబం వారిది అన్నారు, 20 సంవత్సరాల కళా నెరవేరడంతో ముఖ్యంగా యువతలో కొత్త ఉత్సాహం ఏర్పడిందన్నారు, నియోజకవర్గంలో యువత భవిష్యత్తు మార్పుకు జరుగుతుందన్నారు, పుత్తా కుటుంబం పై నియోజకవర్గంలోని ప్రజలందరికీ నమ్మకం ఉందని తెలిపారు, ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, రాఘవ, జనార్ధన్, నాగేంద్ర, చింటూ, రామకృష్ణ బాబు, ఓబులేసు పెద్దచెప్పలి ఎస్సీ కాలనీ యువత తదితరులు పాల్గొన్నారు..

# యువతకు స్ఫూర్తి "అనుకోని అతిథి"

## వైవియు వి.సి. ఆచార్య చింతా సుధాకర్



కడప వైవీయూ, మేజర్‌న్యూస్: సమాజంలో జరుగుతున్న సంఘటనలను అర్థం చేసుకొని ఉన్నతమైన మార్గం వైపు పయనించే యువత ఎప్పుడూ విజయపథంలో పయనిస్తారని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ అన్నారు. కథా రచయిత జ్యోతి జార్జి రచించిన"అనుకోని అతిథి" పుస్తకాన్ని యోగి వేమన విశ్వవిద్యాలయంలో ఉపకులపతి ఆచార్య చింత సుధాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో యువత లక్ష్యసాధనకు ప్రేమ వ్యవహారాలు అవరోధంగా నిలుస్తాయన్నారు. ఇందుకు ఎన్నో ఉదాహరణలను రచయిత జార్జి తన కథల్లో అక్షర రూపం ఇచ్చారన్నారు. అనుకోని అతిథి పుస్తకం యువతను చదివిస్తుంద న్నారు. కుల సచివులు ఆచార్య వై.పి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా యువత అడుగులు వేస్తే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు. అనుకోని అతిథి కథల ద్వారా రచయితలో సమాజ పరిశీలన శక్తి కనిపిస్తుందన్నారు. యోగివేమన విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ స్త్రీలను గౌరవిస్తే మనకు దేవతల వరాలు ఇస్తారని, హింసిస్తే భద్రకాళి అవుతారని తన 'ఎర్ర గులాబీ' కథ ద్వారా చెప్పడం అద్భుతంగా ఉందన్నారు. సినిమాల పిచ్చితో యువత తన ఉజ్వల భవిష్యత్తును బీటలువార్చుకునే తీరు'జీవితం ఓ మధుర స్వప్నం' అనే కథ ద్వారా అద్భుతంగా ఆవిష్కరించారన్నారు. కథలు చిన్నవైన పాఠకులను చివరి వరకు చదివించగలిగేలా ఉన్నాయంటూ రచయితను అభినందించారు. వైవియు పరీక్షల నిర్వాహణ అధికారి ఆచార్య ఎన్ ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక సమాజాన్ని దృష్టిలో ఉంచుకొని, సమకాలీన పరిస్థితులకు దర్పణంగా నిలిచేలా జార్జి కథలు కనిపిస్తాయన్నారు. సమాజంలో జరుగుతున్న అవినీతిని, పాతుకుపోయిన లంచగొండితనాన్ని, ఎండగడుతూ శ్రమైక జీవికి గౌరవం హోదా లభించాలని కోరుకునే తత్వం జార్జి కథల్లో కనిపిస్తుందని చెప్పారు. ఆయనను అభ్యుదయ రచయితగా అభివర్ణించారు. అనుకోని అతిథి కథల సంపుటిలో పాత్రలో సన్నివేశాలన్నీ మన చుట్టూ, మన కళ్ళ ముందు జరుగుతున్నట్టు కనిపిస్తాయన్నారు. జార్జి శైలి బాగుందంటూ అభినందిం చారు. రచయితను కవి, విశ్రాంత తెలుగు భాషోపాధ్యాయులు డాక్టర్ వెల్లాల వెంకటేశ్వర చారి, జర్నలిజం శాఖ అధ్యాపకులు డాక్టర్ తుమ్మలూరు సురేష్ బాబు అభినందించారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు



సిద్దవటం మేజర్‌న్యూస్ : రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయము నందు నియోజకవర్గ ఇన్చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో మొదటగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా సుగవాసి బాల సుబ్రమణ్యం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరమ్మ ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్‌గా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందిన వ్యక్తిగా నిలిచారు అంతేకాకుండా ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మరియు ప్రజలకు అవసరమైన సేవా కార్యక్రమంలో మరెన్నో చేయాలని మనసారా భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలియచేశారు ఈ కార్యక్రమంలో సిద్దవటం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్, దశరథ రామానాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహన కార్యదర్శి, కాడే శ్రీనివాసులు నాయుడు, మాజీ ఎంపీపీ, నరసింహారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, మల్లు సంజీవరెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాల్ రెడ్డి , శంకర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్ యాదవ్, ప్రతాప్ రెడ్డి, పెద్దపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి, దుర్గా ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి, నాగం నరసింహారెడ్డి, బీసీ నాయకులు, పుత్త బాబు, విజయ్, శివ, డాక్టర్ వీంభద్రుడు, హరి, రాజారాం, మురళి నాయుడు , తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఘనంగా రెవిన్యూ దినోత్సవం : తహసిల్దార్ మురాషావలి



సిద్దవటం మేజర్‌న్యూస్ : రెవిన్యూ కార్యాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలందించాలని సిద్దవటం తహశీ ల్దార్ మురాషావలి సిబ్బందికి సూచించారు. మండలకేంద్రమైన సిద్దవటంలో తహసీల్దార్ కార్యాలయంలో గురువారం రెవిన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. మొదటగా 1786 సంవత్సరంలో భారత దేశంలో రెవిన్యూ బోర్డు ఏర్పడిందన్నారు. నాటి నుంచి నేటి వరకు రెవిన్యూ శాఖ కీలకంగా ఉందన్నారు. అన్ని శాఖల సమన్వయంతో రెవిన్యూ శాఖ ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించడంతో పాటుగా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా, కరోనా సమయంలో కీలకంగా వ్యవహరించిందన్నారు. ప్రజలను రెవిన్యూ సిబ్బంది కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా వారి పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది రెవిన్యూ దినోత్సవంగా ప్రకటిస్తూ జీఓ నెంబర్ 81 జారీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మాధవిలత, ఏఎస్ఓ శివ ప్రసాద్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అనురాధ, సీనియర్ అసిస్టెంట్ చంద్ర, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, వీఆర్వో లు, వీఆర్ఏలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# చరిత్రరాసిన పుట్టా తొలి బీసీ ఎమ్మెల్యేగా విజయం

### తొలిసారిగా ఖాజీపేట మండలంలో మెజార్టీ తెర వెనుక చక్రం తిప్పిన డీఎల్



ఖాజీపేట, మేజర్‌న్యూస్: మైదుకూరు నియోజకవర్గంలో రెడ్డి కులం తప్ప ఎవరూ గెలవలేరు అనే నానుడు ఉండేది. అందుకు తగ్గట్టుగానే రెడ్డి కులస్తులే విజయం సాధిస్తూవచ్చారు. అయితే కులం కంటే మంచి అభ్యర్థి ఉంటే ఎవరైనా గెలవచ్చు అని పుట్టా సుధాకర్ యాదవ్ గెలిచి చరిత్రను తిరగరాశారు. మైదుకూరు నియోజకవర్గం 1955లో ఏర్పడింది. అప్పటి నుంచి 2019 వరకు రెడ్డి కులంకు చెందిన వారే ఎమ్మెల్యేగా గెలుస్తూ వస్తున్నారు. అందులో 1955లో బొమ్మ రామిరెడ్డి, 1962లో సి. నారాయణ రెడ్డి, 1967లో నాగిరెడ్డి, 1972లో ఏకగ్రీవంగా నాగిరెడ్డి మైదుకూరు నియోజవర్గ చరిత్రలో మొదటి ఏకగ్రీవంగా గెలిచిన వ్యక్తిగా రికార్డు నెలకొల్పారు. తర్వాత ఎవరికి అవకాశం దక్కలేదు. 1978లో డీఎల్ రవీంద్రారెడ్డి, 1983లో డీఎల్ రవీంద్రారెడ్డి, 1985లో శెట్టిపల్లి రఘురామిరెడ్డి, 1989లో డిఎల్ రవీంద్రారెడ్డి, 1994లో డిఎల్ రవీంద్రారెడ్డి, 1999లో శెట్టిపల్లి రఘురామిరెడ్డి, 2004లో డిఎల్ రవీంద్రారెడ్డి, 2009లో డిఎల్ రవీంద్రారెడ్డి, 2014 లో శెట్టిపల్లి రఘురామిరెడ్డి, 2019 లో శెట్టిపల్లి రఘురామిరెడ్డి, 2024లో పుట్టా సుధాకర్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. చరిత్రను తిరగ రాసిన పుట్టా మైదుకూరు నియోజకవర్గంలో ఇంతవరకు రెడ్డి కులం తప్ప ఎవరు పోటీ చేసిన ఓడిపోతూవచ్చారు. రెడ్డి కులం తప్ప ఎవరు గెలవడం అసాధ్యంగా అందరూ భావించారు. అయితే ఆ భావనలు అన్ని పటాపంచలు చేస్తూ సత్తా ఉంటే గెలవచ్చు అని పుట్టా సుధాకర్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలిచి నిరూపించారు. 2014లో పోటీ చేసిన పుట్టా వైయస్సార్ సిపి కంచుకోటగా ఉన్న నియోజకవర్గంలో తనదైన శైలిలో రాజకీయ ప్రవేశం చేసి అందరిచే ప్రశంసలు పొందారు. అనంతరం 2019లో వైయస్సార్ సిపి విస్తృత గాలిలో భారీ మెజారిటీతో ఓటమి చెందారు. అంతటితో బాధపడకుండా పట్టుదలతో తిరిగి విజయం కోసం సర్వశక్తులు ఒడ్డి 2024 లో భారీ విజయం సాధించి చరిత్ర తిరగరాశారు. తొలి బీసీ ఎమ్మెల్యేగా చరిత్ర తిరగరాశారు చరిత్ర పేజీలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్నారు. 40 ఏళ్ల తర్వాత తొలిసారిగా మెజార్టీ. ఖాజీపేట మండలంలో తెలుగుదేశం మెజార్టీ అందని ద్రాక్ష పండులా ఉండేది అయితే 2024 సార్వత్రిక ఎన్నికల్లో 40 ఏళ్ల తర్వాత తొలిసారిగా 457 ఓట్ల స్వల్ప మెజార్టీ దక్కించుకొని చరిత్ర తిరగరాసింది. 1983 నుంచి జరిగిన అన్ని ఎమ్మెల్యే ఎన్నికల్లో ఒకసారి కూడా మెజార్టీ రాలేదు. దీంతో ఖాజీపేట మండలం అంటే ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి, నేడు వైఎస్ఆర్ సీపీ కంచుకోటలుగా మారాయని అందరి మదిలో నిలిచిపోయింది. 1983 నుంచి 2009 ఎన్నికల వరకు మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ ఆధిక్యత వచ్చేది. 2014 ఎన్నికల నుంచి 2019 వరకు వైఎస్ఆర్ సీపీకి భారీ మెజార్టీ వచ్చేది. కా నీ నేడు టిడిపి కి స్వల్ప మెజార్టీ లభించడంతో టీడీపీ నాయకుల్లో కొత్త ఉత్సాహం నెల కొంది. ఖాజీపేట మండలంలో టిడిపికి కంచుకోటగా మార్చుకోవా లని లక్ష్యం పెట్టుకున్నారు.

**తెర వెనుక చక్రం తిప్పిన డీఎల్.**

పుట్టా గెలుపు కోసం తెర వెనుక మాజీ మంత్రి రవీంద్రారెడ్డి తన వంతు కృషి చేసి చక్రం తిప్పారు. ఖాజీపేట మండలంలో మెజార్టీ రావ డంతో అలాగే బి.మఠం, చాపాడు, మైదుకూరులో తన వర్గమును టిడిపిలో చేర్పించి పుట్టా గెలుపు కోసం కృ షి చేశారు. మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పై ఉన్న వ్యతిరేకత పుట్టా కృషి డిఎల్ వర్గం సహాయం అన్ని కలిసి పు ట్టా విజయంకు తోడ్పడ్డాయి. సెంటిమెంట్ సాగింపు. మైదుకూరు నియోజకవర్గంలో హ్యాట్రిక్ అనేది ఎవ్వరికి అం దని ద్రాక్ష పండులా మారింది. మాజీ మంత్రి డిఎల్ రవీం ద్రా రెడ్డి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన హ్యాట్రిక్ సాధిం చలేకపోయారు. రెండుసార్లు గెలిచిన తర్వాత శెట్టిపల్లి రఘురామి రెడ్డి ఒకసారి గెలుస్తూ వచ్చారు. డిఎల్ రాజకీయ ప్రవేశం నుంచి తప్పుకున్న తర్వాత 2014, 2019 ఎన్నికలలో శెట్టిపల్లి రఘురామిరెడ్డి విజయం సాధించారు. 2024లో గెలిచి హ్యాట్రిక్స్ సాధిస్తారని అందరూ అంచనా వేశారు. అయితే ఆ సెంటిమెంట్ ప్రకారము నిజం చేస్తూ పుట్టా విజయం సాధించారు. దీంతో హ్యాట్రిక్ అన్న విజయం ఎవరికి అందని ద్రాక్ష పండుల దూరంగా ఉండిపోయింది హ్యాట్రిక్ ఓటమి దూరమే మైదుకూరు నియోజకవర్గంలో హ్యాట్రిక్ విజయం అందరికీ అందని ద్రాక్షలా ఎలా ఉందో. హ్యాట్రిక్ ఓటమి కూడా ఎవరు చెందలేదు. 1989, 1994 రెండుసార్లు ఓడిపోయిన శెట్టిపల్లి రఘురాం రెడ్డి హ్యాట్రిక్ ఓటమి చెందుతారని అప్పట్లో అందరూ భావిం చారు కానీ హ్యాట్రిక్ ఓటమి అధికమించి 1999 విజయం సాధించారు, తర్వాత జరిగిన 2004 ,2009 ఎన్నికల్లో ఓటమి చెందారు. 2014లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి హ్యాట్రిక్ ఓటమి చెందలేదు.. పుట్టా సుధాకర్ యాదవ్ 2014, 2019లో జరిగిన ఎన్నికల్లో శెట్టిపల్లి రఘురామి రెడ్డి చేతిలో రెండుసార్లు ఓటమి చెందారు. 2024 ఎన్నికల్లో ఓటమి చెందకుండా హ్యాట్రిక్ ఓటమి నుంచి బయటపడ్డారు. మైదుకూరు నియోజకవర్గంలో ఇంత వరకు ఎవరికి హ్యాట్రిక్ విజయం గాని హ్యాట్రిక్ ఓటమి కానీ లభించకపోవడం విశేషం.

# ఖరీఫ్ కు సంబంధించి వ్యవసాయ ఉత్పత్తుల ధరలు నామమాత్రంగా పెంపు

### రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి



కమలాపురం మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం 2024-2025 వ సంవత్సరం ఖరీఫ్‌కు సంబంధించిన వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరలను నామమాత్రంగా పెంచడం రైతుల్లో నిరాశ మిగిల్చిందని కమలాపురం టిడిపి రైతు సంఘం అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి అన్నారు, గురువారం స్థానిక టిడిపి కార్యాలయ విలేకరుల సమావేశంలో కమలాపురం నియోజకవర్గం టిడిపి రైతు సంఘం అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఖరీఫ్ కు సంబంధించిన వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరను నామమాత్రంగా ప్రకటించడం ఆయా రాష్ట్రాలలో పంటలు ఉత్పత్తి వ్యయాన్ని పరిగణలోకి తీసుకోకుండా మరియు స్వామినాథన్ కమిటీ సిఫార్సును అమలులోకి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం తన ఇష్టానుసారంగా మద్దతు ధరలు ప్రకటించడం రైతులను మోసగించడమే అన్నారు, మన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో సాగయ్యే ఆయా వ్యవసాయ పంటల ఉత్పత్తి వ్యయం అనుగుణంగా వరి సాధారణ రకానికి రూ. 3000లు గాను గ్రేడ్ రకానికి 3200గాను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయడం జరిగిందన్నారు, కానీ కేంద్ర ప్రభుత్వం సాధారణ వరి రకానికి 2300 గాను ఏ గ్రేడ్ రకానికి 2320 రూపాయలు గాను నిర్ణయించడం రైతులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు, వరికే కాకుండా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మిగతా 13 రకాల పంటల ఉత్పత్తుల ధరలను కూడా రాష్ట్ర ప్రభుత్వ సిపార్సులను పరిగణలోకి తీసుకోకుండా కనీసం మద్దతు ధరలను నామమాత్రంగా ప్రకటించి రైతుల ఆశలపై నీళ్లు చల్లింద న్నారు. దీన్ని బట్టి చూస్తే కేంద్ర ప్రభుత్వానికి వ్యవసాయ రంగంపై తనకు ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థం అవుతుంది ఆయన తెలిపారు ప్రస్తుతము వ్యవసాయ పనులు ప్రారంభమవుతున్నాయని రైతులందరూ పొలం పనుల లో బిజీగా ఉన్నారని రైతులకు కావలసిన విత్తనాలు యూరియా అందుబాటులో ఉండే విధంగా అధికారులు చూడాలన్నారు, ఈ కార్యక్రమంలో కమలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి, రవీంద్రారెడ్డి, రామ మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిలువు దోపిడి

మొదటిపేజీ తరువాయి

భారీ గానే జేబుకు చిల్లు పడాల్సిందే. థియేటర్లో అడుగు పెట్టక ముందే పార్కింగ్ పేరుతో కార్లకు 30 రూపాయలు, ద్విచక్ర వాహనానికి 20 రూపాయలు వసూలు చేస్తున్నారు. అలాగే ఇక మంచి మంచి థియేటర్లలో క్యాంటీన్ దగ్గరికి వెళితే గుండె గుభేల్ అనాల్సిందే. ఆఫ్ లీటర్ కూల్ డ్రింక్ గ్లాసులో పోసి ఏకంగా 50 రూపాయలు వసూలు చేస్తున్నారు. పాప్కార్న్ చిన్నది 50 రూపాయలు, పెద్దది 100 రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇక మొక్కజొన్న విత్తనాలు మసాలా వేసి చిన్న కప్పులో ఇస్తూ వంద రూపాయలు తీసుకుంటున్నారు. పెద్ద పెద్ద రెస్టారెంట్లో కూడా ఈ రేట్లు ఉండవు కానీ, కొన్ని సినిమా థియేటర్లో మాత్రం ఇదే రేట్లకు తినుబండారాలు అమ్ముతూ, నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్న ఎవ్వరు పట్టించుకునే పరిస్థితి లేదు. పెద్ద పెద్ద సిటీలతోపాటు, మున్సిపాలిటీలలో, మేజర్ గ్రామపంచాయతీలలోనూ ఇలాంటి పరిస్థితి ఉన్న ఒక్క అధికారి కూడా అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదంటే పరిస్థితి ఏంటో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఒక సినిమాకు ఒక కుటుంబం ఎల్లాలంటే టిక్కెట్ల కోసం వెయ్యి రూపాయలు ఖర్చు అయితే, పైన తినుబండారాల కోసం మరో వెయ్యి ఖర్చువుతుంది అంటే మరి ఎంత నిబంధనలకు విరుద్ధంగా థియేటర్లలో అధిక రేట్లకు అమ్ముతూ యాజమాన్యాలు సొమ్ము చేసుకుంటున్నాయో అర్థం చేసుకోవచ్చు. కడప లాంటి పెద్ద పెద్ద సిటీలలో టికెట్ రేటు 100 నుండి 200 రూపాయలు ఉంటుంది. అలాగే రాజంపేట లాంటి మున్సిపాలిటీలలో 100 రూపాయల నుండి 150 రూపాయల వరకు ఉంటుంది. రైల్వే కోడూరు లాంటి మేజర్ గ్రామపంచాయతీలలో కూడా 100 నుండి 150 రూపాయలు రేట్లలోని టికెట్ రేట్లు ఉన్నాయి. దీనికి తోడు కొంచెం హంగు ఆర్భాటం ఉన్న థియేటర్లలో ఇష్టారాజ్యంగా తినుబండారాల అమ్ముతున్న ఎవరూ పట్టించుకోకపోవడం, ఎవరైనా ప్రశ్నిస్తే దిక్కున చోట చెప్పుకోండి , ఇలాగే అమ్ముతాం ఇష్టమైతే కొనండి లేకుంటే లేదు అని బెదిరింపులకు దిగుతుండడం చూస్తుంటే మరి కట్టడి చేయాల్సిన అధికారులు ఎవరి కట్టుబాటులో ఉన్నారో స్పష్టంగా అర్థమవుతుంది.

**అధికారులు ఎందుకు స్పందించరు...**

ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా భారీ ధరలకు థియేటర్లలో తినుబండారాల అమ్ముతూ, భారీగా పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్న అధికారులు ఎందుకు స్పందించరో అర్థం కావడం లేదని పలువురు ప్రేక్షకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. థియేటర్ల కు సంబంధించి ప్రభుత్వం ఒక ప్రత్యేక రేట్ల పరిస్థితిని తీసుకువచ్చిన, పార్కింగ్ ఫీజును వసూలు చేయవద్దని చెప్పినా అవి తమకు వర్తించవని థియేటర్ యజమానులు చెబుతుండడం చూస్తుంటే వినోదానికి వెళ్లి జేబుకు చిల్లు వేసుకోవడం తప్ప ప్రేక్షకులకు మిగిలింది ఏమీ లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. థియేటర్ యాజమాన్యాలు అధికారులకు అవసరమైనప్పుడు సేవలు చేస్తుండడం వల్లనే అధికారులు కూడా ప్రేక్షకుల నిలువ దోపిడి తెలిసి కూడా మిన్నకున్నట్లు పలువురు తెలియజేస్తున్నారు. త్రీ కే, ఫోర్ కే, ఏసీ అంటూ వివిధ సదుపాయాలు కల్పిస్తున్నామని భారీగా థియేటర్లో టికెట్ రేట్లు



పెంచుకొని కూడా, మిగిలిన వాటిని కూడా అధిక రేట్లకు అమ్ముతూ వసూలు చేస్తున్న థియేటర్ యాజమాన్యాలపై చర్యలు తీసుకుని ప్రేక్షకుల నిలువ దోపిడిని అరికట్టాలని పలువురు కోరుతున్నారు. మరి చూడాలి థియేటర్ యాజమాన్యులకు అధికారులు కొమ్ము కాస్తారో లేక ప్రభుత్వ నిబంధనల మేర వ్యవహరించేలా చర్యలు తీసుకుంటారో...

**డిజిటల్ చెల్లింపులకు నో...**

కొన్ని థియేటర్లలో ఫోన్ పే గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపులకు క్యాంటీన్లో నో చెబుతున్నారు. క్యాష్ మాత్రమే ఇవ్వాలని, ఇతర డిజిటల్ చెల్లింపులకు అనుమతి లేదని బహిరంగంగానే తెలియజేస్తున్నారు. పైకి డిజిటల్ చెల్లింపుల కోసం క్యూఆర్ కోడ్ను ఏర్పాటు చేసిన చెల్లించే సమయంలో మాత్రం కుదరదని చెబుతున్నారు. అలాగే క్యాంటీన్లలో కొనుక్కోవాలంటే వంద , రెండు వందలకు కొనుక్కుంటే చిల్లర మనము తీసుకు వెళ్ళవలసిందే. 500 ఇచ్చిన తిరిగి చిల్లర తీసుకురావాలని వెనక్కి పంపుతున్నారు. అసలు వినోదం కోసం అని పోతే సగటు ప్రేక్షకుడు మాత్రం థియేటర్ యాజమాన్యాల నిబంధనలతో నిలువు దోపిడీతో పాటు నిరాశగా వెను తిరగవలసిన పరిస్థితి ఏర్పడిందని, ప్రేక్షకుల కోసం అన్ని హంగులతో సిద్ధమైన థియేటర్లోకి వినోదం వినోదం కోసం ప్రేక్షకుడు వెళితే మాత్రం ప్రేక్షకుని ముఖ చిత్రమే మారిపోయే పరిస్థితి ప్రస్తుతం నెలకొంది. మరి చూడాలి రోజురోజుకీ పేటిరేగిపోతున్న ప్రేక్షకుని నిలువు దోపిడికి అధికారులు అడ్డుకట్ట వేస్తారో లేక యాజమాన్యాల తో ఉన్న సత్సంబంధాలను కొనసాగిస్తారో

# గట్టుమీద పల్లెలో అమ్మవారిని దర్శించుకున్న ముక్కా వరలక్ష్మి



చిట్వేలి మేజర్న్యూస్: అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం గ్రామీణ ప్రాంతాలలో సంస్కృతి సాంప్రదాయాలకు ఎంతో విలువనిస్తుంటారు ముఖ్యం గా గంగమ్మ తల్లికి అత్యంత నిష్టతో వైభవవేతంగా ముద్దలకార్యక్రమం గట్టు మీదపల్లెలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఊరంతా బంధుమిత్రులతో స్నేహితులు శ్రేయోభిలాషులతో కలకలలాడింది ఇక్కడ జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రైల్వే కోడూర్ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి సతీమణి వరలక్ష్మి హాజరైనారు ఆమె మొదట ఆ ఊరి గంగమ్మ తల్లికి భక్తితో పూజా కార్యక్రమాలు నిర్వహించి తరువాత శ్రేయోభిలాషుల ను పల కరించడానికి గ్రామంలో కలియతిరిగారు ఆమె ఆ గ్రామంలోని వ్యక్తులతో సొంత వ్యక్తి లాగా కలిసిపోతూ వారిని పలకరిస్తూ వారితో కరచాలం చేసి ఫోటోలు దిగడంతో ఆ గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో టీడీపీ యువ నాయకులు రాజు గుంట సర్పంచ్ గుత్తి నరసింహ ఎంపీటీసీ నాగార్జున బత్తిన వేణుగోపాల్ రెడ్డి జనసేన నాయకులు మాదాసు నరసింహ సుధీర్ రెడ్డి నేతి వారి పల్లితెలుగుదేశం నాయకులు సుబ్రహ్మణ్యం ఎన్నారు లోకనాథ్ చంగల్ రాయుడు భారీ సంఖ్యలో కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు వీరికి స్థానిక నాయకులు సువారుపూ సుబ్రహ్మణ్యం వెంకటేశు రియాజ్ తుపాకుల పెంచలయ్య నాగేశ్వర ఘన స్వాగతం పలకడం జరిగింది

# ముక్కా వారి పల్లెలో నారా భువనేశ్వరి పుట్టినరోజు వేడుకలు



ఓబులవారిపల్లి మేజర్న్యూస్: ఓబులవారిపల్లె మండలం ముక్కావారిపల్లి గ్రామం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి పుట్టినరోజు సందర్భంగా ముక్కవారిపల్లిలో అభిమానులతో కలిసి రైల్వే కోడూరు టీడీపీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి కోడలు శిరీష రెడ్డితో కలసి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రెవిన్యూ యంత్రాంగా ఎల్లప్పుడు ముందుండాలి





రాయచోటి, మేజర్న్యూస్ : ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రెవిన్యూ యంత్రాంగా ఎల్లప్పుడు ముందుండాలని డిఆర్ఓ సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు రెవిన్యూ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ...ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రెవిన్యూ యంత్రాంగా ఎల్లప్పుడు ముందుండి ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి వచ్చే అర్జీలపై రెవెన్యూ అధికారులు సిబ్బంది వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజా సమస్యలు ఎప్పుడైతే తగ్గుతాయో ఆరోజు రెవిన్యూ వ్యవస్థ పూర్తి స్థాయిలో పనిచేసినట్లని తమ అమూల్యమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. అన్నమయ్య జిల్లాలోని రెవెన్యూ అధికారులందరూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. డిప్యూటీ తహసిల్దార్ నరసింహ కుమార్ మాట్లాడుతూ....జి ఒ నెంబర్ 81ని తీసుకవచ్చి జూన్ 20 న రెవిన్యూ డే గా జరుపుకోవడానికి కృషి చేసిన బొప్పరాజు వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రెసిడెంట్ ఏపీ ఆర్ ఎస్ ఏ జనరల్ సెక్రటరీ రమేష్ లకు జిల్లా రెవిన్యూ సిబ్బంది తరపున కృతజ్ఞతలు తెలిపారు. 1953 లో మొదలై ప్రజలకు అందుబాటులో ఉంటూ వారితో మమేకమై వారి కొరకు పని చేసే వ్యవస్థ రెవిన్యూ వ్యవస్థ అన్నారు. కోడి కూయక మునుపే నిద్రలేచి చిమ్మ చీకటి వరకు ప్రజాసేవకే పని చేసే వారే రెవిన్యూ ఉద్యోగులని, జనన, మరణ, కుల ధ్రువీకారణ,రైతుల భూముల ఘనంకాలు నిర్వహిస్తూ పనిచేసే వ్యవస్థ తాహసీల్దార్ వ్యవస్థ అని గుర్తుచేశారు. ప్రజా సమస్యల పరిస్కార వేదికలో వచ్చే సమస్యలపై రెవెన్యూ మరింత మెరుగ్గా పనిచేసి వచ్చే రెవిన్యూ డే లోగా ప్రజా సమస్యల శాతాన్ని పూర్తిగా తగ్గే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖలో ఉత్తమసేవలు అందించిన పలువురు విశ్రాంత ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో గోవిందు, గ్రామ, మండల, జిల్లా రెవిన్యూ అధికారులు కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.SURYAA.com
గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతన్న
సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను
కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, అగ్రికల్చర్, కడప క్రైం, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, ప్రొద్దుటూరు క్రైం, మైలవరం, పెద్దముడియం,
అన్నమయ్య జిల్లా - తంబళ్ళపల్లి - పిటిఎం, మదనపల్లె క్రైం, పెనగలూరు. గాలివీడు
సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468
8897594213

# బిజెపి పాలనలో పరీక్షల నిర్వహణ సంస్థలు వైఫల్యం

**కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అన్వర్ భాష**



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ బిజెపి పాలన లో కేంద్ర విద్యా సంస్థలు, పరీక్ష నిర్వహణ సంస్థలు అస్తవ్యస్తంగా, అవినీతి మయంగా తయారయ్యాయని కాంగ్రెస్ రాష్ట్ర ప్రతినిధి డా.అన్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతికి తావు లేకుండా చేస్తామని ప్రగల్బాలు పలికిన మోడీ ప్రభుత్వం, అవినీతిలో రికార్డులు సృష్టించే దిశగా పయనిస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. దేశ భవి ష్యత్తును మార్చగలిగే శక్తి ఉన్నను, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ, విద్యా ర్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చిందని ఆయన మండి పడ్డారు. దేశంలో ఎంతో అత్యున్నతంగా భావించే వైద్య విద్యా ప్రవేశ పరీక్ష నీట్, మరియు దేశానికే తలమానికంగా భావించే విశ్వవిద్యాలయాల అధ్యాపక నియామక పరీక్ష నెట్, రెండు పరీక్షల నిర్వహణ అవినీతిమయం కావడం కేంద్ర ప్రభుత్వానికి, సిగ్గుచేటని ఆయన దుయ్యబట్టారు. నెట్ పరీక్ష రద్దు చేసిన విధంగానే నీట్ కూడా రద్దుచేసి, అవినీతికి పాల్పడిన వ్యక్తులు, ప్రభుత్వ అధికారులను శిక్షించి, వైద్య విద్య విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# జివో 117ను రద్దు చేయండి

**ఎస్టీయు నాయకుడు పి.రమణారెడ్డి**



కలసపాడు మేజర్ న్యూస్ : ప్రభుత్వ విద్యారంగానికి తీవ్ర ప్రమాదకారిగా పరిణమించిన జీవో 117ను రద్దు చేయాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) రాష్ట్ర అదనపుప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి నూతన ప్రభుత్వాన్ని కోరారు.గురువారం సంఘ సభ్యత్వ నమోదులో భాగంగా ఇ.రామాపురం లోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల యందు ఏర్పాటు చేసిన సమావేశంలో రమణారెడ్డి మాట్లాడుతూ,గత ప్రభుత్వం అనాలోచితంగా చేపట్టిన పాఠశాలల విలీనప్రక్రియ కారణంగా గ్రామీణ ప్రాంతాలలోని పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన పిల్లలు ప్రభుత్వవిద్యకు దూరమవుతున్నా రన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జీవో 117ను రద్దుచేసి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను యథావిధిగా కొనసాగిస్తామని ప్రస్తుత మానవ వనరుల అభివృద్ధి శాఖ మాత్యులు నారా లోకేశ్ ఇచ్చిన హామీని అమలు చేసేదిశగ్ చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంతో పాటు సమాంతరంగా తెలుగు, ఉర్దూ మాధ్యమాలను కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా అసోషియేట్ అధ్యక్షుడు ఎం.శేఖర్ బాబు,జిల్లా అదనపుప్రధాన కార్యదర్శి ఎస్వీ.సత్యనారాయణ, జిల్లా కమిటీ కన్వీనర్ కె.వి.సత్యనారాయణ, జిల్లాకౌన్సిలర్లు కె.శ్రీనివాసులు, మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సి.వెంకటరెడ్డి, బి.ఎన్.వి.ప్రసాద్, రాజు, రమణయ్య, ప్రధానోపాధ్యాయుడు ఎస్.కమాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఒకినోవా గుజురియో దూ ఫెడరేషన్ నేషనల్ జనరల్ సెక్రటరీగా డాక్టర్ ఏ.ఆర్.సురేష్



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఒకినోవా గుజురియోదూ ఫెడరేషన్ నేషనల్ జనరల్ సెక్రటరీగా గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఏఆర్.సురేష్ ను నియమించడం జరిగింది. మలేషియాలో ఈనెల 17న జరిగిన ఇంటర్నేషనల్ ఒకినావా గుజురియో దూ ఫెడరేషన్ సమావేశాలలో మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఏ.ఆర్.సురేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఒకినోవా గుజురియో దూ ఫెడరేషన్ ఇండియా జనరల్ సెక్రటరీ గా డాక్టర్ ఏఆర్.సురేష్‌ను నియమిం చడం జరిగిందని ఇంటర్నేషనల్ అధ్యక్షులు గ్రాండ్ మాస్టర్ సోకెసార్ కె.అనంతన్ ప్రకటిం చారు. ఇందుకు సంబంధించిన నియమక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏ.ఆర్.సురేష్ మాట్లాడుతూ ఒకినోవా గుజురియో దూ ఫెడరేషన్ నేషనల్ జనరల్ సెక్రటరీ గా నియమించిన మహగురు సోకెసర్ కె.అనంతన్ మాస్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.అనంతన్ మాస్టర్ ఇచ్చిన ప్రోత్సాహంతో ఈ స్థాయికి ఎదగడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు.

# అల్లనేరేడు పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు

**నేరేడు పండ్లు తినడం వల్ల మూత్ర సమస్యలు తగ్గుతాయి -షుగర్ వ్యాధిని తగ్గించుకోవచ్చు**



వీరబల్లి మేజర్ న్యూస్: అల్లనేరేడు పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు చెప్తున్నారు. మనకు ప్రకృతి అనేక పండ్లను కాలాను గుణంగా అందిస్తూ ఉంటుంది. వాటిలో అల్ల నేరేడు పండ్లు, మే నెలలో ప్రారంభమై జూన్, జూలై, వరకు లభిస్తాయి. ఈ కాయలను తినడం వల్ల మనం వాతావరణ మార్పుల కారణంగా వచ్చే ఇన్ఫెక్షన్ ల బారిన పడకుండా ఉంటాము. ఈ కాయలు చూడడానికి చిన్న ఉసిరికాయల మాదిరి ఉంటాయి. ఈ చెట్లు ఎక్కువగా అటవీ ప్రాంతాల్లో పెరుగుతాయి. అటవీ ప్రాంతాల్లో నివసించే వారు వీటిని అడవుల నుండి సేకరించి పట్టణాలకు తెచ్చి అమ్ముతూ ఉంటారు. ఎక్కువగా అడవులల్లో తిరిగే వారు ఈ కాయలను నోట్లో వేసుకుని చప్పరిస్తూ నీటిని మింగుతూ ఉంటారు. ఇలా చేయడం వల్ల దాహం వేయకుండా ఉండడంతో పాటు శక్తిని కూడా కోల్పోకుండా ఉంటారు. అలాగే ఈ కాయలను చప్పరిస్తూ నడవడం వల్ల ఎంత దూరం నడిచినప్పటికీ కాళ్ల నొప్పులు రాకుండా కూడా ఉంటాయట. అదే విధంగా అల్లనేరేడు చెట్టు దగ్గర చక్కటి సువాసన వస్తూ ఉంటుంది. ఈ చెట్టు గాలిని పీలిస్తే మనసుకు ఎంతో ఆహ్లాదంగా ఉంటుంది. అలాగే ఈ చెట్టు గాలిని పీల్చడం వల్ల మనం అనేక అనారోగ్య సమస్యలను కూడా దూరం చేసుకోవచ్చు. ఈ అల్లనేరేడు కాయలు వగరుగా ఉంటాయి. అలాగే వీటిలో మన శరీరానికి అవసర మయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. ఈ పండ్లు తినడం వల్ల మనం చక్కటి ఆరోగ్యాన్ని పొందవచ్చు. చెప్తున్నారు. ఈ కాయలను తినడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఈ కాయలను మజ్జిగలో ఊరవేసుకుని మరి కొంతమంది తింటూ ఉంటారు. అలాగే నిమ్మకాయ పచ్చడిలో వేసుకుని తింటూ ఉంటారు. ఇలా తీసుకోవడం వల్ల రోగనిరోధకశక్తి పెరిగి ఇన్ఫెక్షన్ లబారిన పడకుండా ఉండవచ్చు. అదే విధంగా అల్ల నేరేడు పండ్లను తీసుకోవడం వల్ల శరీరంలో విష పదార్థాలు, వ్యర్థాలు తొలగిపోతాయి. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. శరీరంలో రక్తప్రసరణ వ్యవస్థ మెరుగుపడుతుంది. అలాగే ఈ కాయలను తిన దం వల్ల నాడీ సంబంధిత సమస్యలు రాకుండా ఉంటా యి. మెదడు చురుకుగా పని చేస్తుంది. జ్ఞాపకశక్తి పెరుగు తుంది. మతిమరుపు రాకుండా ఉంటుంది. అదే విధం గా ఈ అల్లనేరేడు పండ్లు తినడం వల్ల మూత్రపిండాల సమస్యలు తగ్గుతాయి. లైంగిక సామర్థం పెరుగు తుంది. లైంగిక సమస్యలతో బాధపడే వారు ఈ అల్ల నేరేడు పండ్లు తినడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఈ కాయలను పిల్లల నుండి పెద్దల వరకు ఎవరైనా తిన వచ్చు. ఈ విధంగా అల్లనేరేడు పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ఇవి లభించే కాలంలో వీటిని వీలైనంత ఎక్కువగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి

**- సచివాలయం అడ్మిన్ కు టిడిపి నాయకులు,ప్రజల విజ్ఞప్తి**



మదనపల్లె,మేజర్ న్యూస్ : వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ప్రశాంత్ నగర్ సచివాలయం అడ్మిన్ అభిషేక్ కి వార్డు ప్రజలు విజ్ఞప్తి చేశారు.ఈ నేపథ్యంలో గురువారం తెలుగుదేశం నాయ కులు దుబ్బిగాళ్ల భాస్కర్,ప్రవీణ్ రాయల్,మస్తాన్,నౌజియా,సత్తార్ ఖాన్, మల్లికార్జున నాయుడుతో కలిసి వార్డులో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా దుబ్బిగాళ్ల భాస్కర్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు విస్తృతంగా కురుస్తున్నాయని,దీనిని దృష్టిలో ఉంచుకొని మురుగునీటి కాలువలను ప్రతిరోజు శుభ్రంగా ఉంచాలన్నారు.తద్వారా ప్రజలను జబ్బులు బారి నుండి కాపాడవచ్చునన్నారు.అంతేకాకుండా వార్డులో విపరీతంగా పెరిగిపోయిన పిచ్చి మొక్కలు,గడ్డిని తొలగించాలని కోరారు.నూతన ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఇప్పటికే పట్టణంలో మెరుగైన పారిశుధ్యానికి చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అనంతరం వార్డ్ అడ్మిన్ అభిషేక్ మాట్లాడుతూ వార్డులో నెలకొన్న సమస్యలను దాదాపు పరిష్కరించడం జరిగిందని,ప్రతిరోజు మురుగునీటి కాలువలను శు భ్రం చేయిస్తామన్నారు.వార్డులో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాల మేరకు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# అనీమియా లేని భారతదేశమే లక్ష్యం

తొండూరు మేజర్ న్యూస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొండూరు యందు డాక్టర్ రేష్మా ఆధ్వర్యం.లో సికిల్ సెల్ అనీమియా నిర్మూలన కొరకు ప్రజలతో కలిసి గురువారం ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య అవ గాహన కలిగించే 2047 వ సంవత్సరం నాటికి సికిల్ సెల్ అనీమియా లేని భారత దేశం మన లక్ష్యమని తెలిపారు తర్వాత ఇనగలూరు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సికిల్ సెల్ అనీమియా పై అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని రమణమ్మ, సూపర్ వైజర్ శశికళ ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు,ప్రజలు పాల్గొన్నారు.

# వెంకట్ రెడ్డి బహిరంగ చర్చకు సిద్ధమా

**తెలుగుదేశం పార్టీ నాయకులు**



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ళ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాశినాయన పోరుమామిళ్ళ మండలాలకు సంబం ధించిన తెలుగుదేశం పార్టీనేతలు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి వెన్నుపోటు పొడిచిన నరసాపురం గ్రామానికి చెందిన వెంకటరెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. ఈనెల 19వతేదీ కొంతమంది అమాయకులతో ఇంట్లో కూర్చొని నీవు రాసిన స్క్రిప్ట్ చదివించి ఉన్న గౌరవం పోగొట్టుకున్నారన్నారు. కలస పాడు, పోరుమామిళ్ళ కాశినాయన మండలాలకు చెందిన టిడిపి నాయకుల పేర్లు చెప్పి విమర్శించడం జరిగిందన్నారు. టిడిపి పార్టీలో వుంటూ అహర్ని శలు కష్టపడి నీతి నిజాయితిగా పనిచేసే నాయకులను చోటా,మోటా నాయ కులు అనడం సరికాదన్నారు. ఇలా అయితే మీ చరిత్ర బట్టబయలు చేస్తా మన్నారు. ప్రతి ఎన్నికలలో ఎవరో ఒకరిదగ్గర ఎంతో కొంత ప్యాకేజి కి అమ్ముడు పోయి నీ కుంటుబ గౌరవాన్ని పోగొట్టుకోవడం చాలా బాధాకర మన్నారు. బద్వేలు నియోజక వర్గం ఉపఎన్నికల్లో బిజెపి నుండి ఎంత ప్యాకేజి తీసుకున్నాడో వెళ్ళి మీ ప్యాకేజి స్టార్‌ని అడగండని తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాసులురెడ్డి, వెంకట సుబ్బయ్య, రమణారెడ్డి, సుబ్బారెడ్డి, రోహిత్ రెడ్డి మండిపడ్డారు .స్థానిక సంస్థల ఎన్నికలలో నరసాపురం సర్పంచ్ ను గెలిపించానని గొప్పలు చెప్పుకోవడం కాదు సర్పంచి దగ్గర ఎంతడబ్బులు వసూలు చేశావో అందరికి తెలుసు అన్నారు. ఎంపీటీసీ ఎన్నికల్లో వైస్సార్సీపీ నాయకులతో రెండు సార్లు లాలూచీ పడలేదా,జడ్పీటీసీ ఎన్నికల్లో వైస్సార్సీపీ వాళ్ళతో లాలూచీ పడి అమ్ముడుపోలేదా, మళ్ళీ నీవు ఏవిదంగా నిజాయితీ పరుడువి చెప్పగలవన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల లో అధిష్ఠానం ప్యాకేజి స్టార్‌ను పక్కన పెట్టడంతో విజయమ్మ మీద, రితేష్ రెడ్డి మీద పిచ్చి మాటలు మాట్లాడుతున్నావు. వెంకటరెడ్డి సూటిగా ప్రశ్నిస్తున్నాం ఏమి తెలియని అమా యకులతో మాట్లాడించడం కాదు మీకు ధైర్యంవుంటే బహిరంగ చర్చకు వస్తే, అంతేకాదు మీరు ఎవరిని రమ్మంటే, ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తా మని, మీరు ఎంత నిజాయితీపరులో తెలుస్తుందన్నారు. ఇలాంటి వారిని అధిష్ఠానం పార్టీ నుండి వెంటనే బహిష్కరించాలని కోరారు.